**వింత ఆచారం.. రాళ్లతో హెూలీ..**

మామూలుగా హెూలీ పండుగ అంటే పిల్లలు, పెద్దలు అంతా కలిసి ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుని ఆనందోత్సాహాలతో జరుపుకుంటారు. కానీ, రాజస్థాన్‌లోని దుంగార్‌పూర్‌లో మాత్రం ఈ పండుగ రోజున అక్కడి స్థానికులు వింత ఆచారం పాటిస్తున్నారు. రంగులతో కాకుండా రాళ్లతో హెూలీ జరుపుకుంటారు.స్థానికులు రెండు వర్గాలుగా విడిపోయి ఒకరిపై ఒకరు రాళ్లు రువ్వుకుంటారు.

# నిజం చెపుతాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక

**కేంద్రంపై ఉమ్మేస్తే...**

తెలంగాణలో 10 లక్షల ఎకరాల్లో పంటలు ఎండిపోయినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వానికి ఎలాంటి బాధ లేదని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ మండిపడ్డారు. రైతు భరోసా ఇవ్వరని, రుణమాఫీ చేయరని, పంటనష్టం ఇవ్వరని విమర్శించారు. దమ్ముంటే ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం మీద ఉమ్మేస్తే ఆకాశం మీద ఉమ్మేసినట్టేనని చెప్పారు.

సూర్యాపేట | ఆదివారం | 16-03-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక: 26 | పేజీలు: 4 | వెల: రూ.1/-

# రెండోసారి నేనే ముఖ్యమంత్రిని...

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

- భవిష్యత్తులో నేను చెప్పిందే జరుగుతుంది
- వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధిస్తుంది
- మొదటిసారి బీఆర్ఎస్ మీద వ్యతిరేకతతో ఓటు వేశారన్న రేవంత్ రెడ్డి
- రెండోసారి మా మీద నమ్మకంతో ఓటు వేస్తారన్న ముఖ్యమంత్రి
- ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసి ప్రజల వద్దకు వెళతామని వెల్లడి



**ముఖ్యమంత్రి పదవిపై రేవంత్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. రెండోసారి కూడా ముఖ్యమంత్రిని అయ్యేది తానేనని సీఎం రేవంత్ రెడ్డి చెప్పుకొచ్చారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధిస్తుందని...రెండోసారి నేనే ముఖ్యమంత్రి అవుతానని ధీమా వ్యక్తం చేశారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్‌పై వ్యతిరేకతతో తమకు ఓటు వేశారు..**

హైదరాబాద్,మార్చి15,(నిజం చెపుతాం) 2028లో జరగబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధిస్తుందని...రెండోసారి నేనే ముఖ్యమంత్రి అవుతాను'అంటూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. మ్మొదటిసారి బీఆర్ఎస్‌పై వ్యతిరేకతతో తమకు ఓటు వేశారు అని రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. రెండోసారి కూడా తమపై ప్రేమతో ఓటు వేస్తారని చెప్పుకొచ్చారు. సంక్షేమ పథకాల లబ్ధిదారులే తమ ఓటర్లుగా అభివర్ణించారు. నేను పనిని నమ్ముకుని ముందుకు వెళ్తున్నా...ఇచ్చిన ప్రతీ హామీని నిలబెట్టుకుంటాం అని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. 'స్టేచర్ కాదు స్టేట్ ఫ్యూచర్ నాకు ముఖ్యం. 25 లక్షల మంది పైచీలుకు రుణమాఫీ జరిగింది. ఒక్కో కుటుంబంలో నలుగురు ఉన్న రుణమాఫీ లబ్ధిదారుల సంఖ్య కోటి. కోటిమంది మహిళలకు ఖచ్చితంగా లబ్ధి చేకూరుస్తా. వారంతా ఇప్పుడు మాట్లాడకపోయినా ఓటు మాకే వేస్తారు. గతంలో నేను చెప్పిందే జరిగింది. భవిష్యత్తులో నేను చెప్పిందే జరుగుతుంది'అని సీఎం రేవంత్ రెడ్డి జోస్యం చెప్పారు. నా బిడ్డను తిడితే నాకు బాధ కలుగుతుందిసోషల్ మీడియాలో పిచ్చి రాతలు రాస్తే ఊరుకునేది లేదని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి శనివారం రోజున శాసనసభలో మాట్లాడుతూ... జర్నలిస్టుల అరెస్ట్ విషయంపై స్పందించారు. పెయిడ్ ఆర్టిస్టులను తీసుకొచ్చి, వాటిని రికార్డు చేసి సోషల్ మీడియాలో పెట్టినందుకు పోలీసులు వారిని అరెస్ట్ చేశారని చెప్పారు. సోషల్ మీడియాలో పెట్టిన వీడియోలో ఏ విధమైన భాష వాడారనేది ఒకసారి చూడాలని కోరారు. గతంలో 2014-15లో కొత్తగా ఎమ్మెల్యేలు ప్రమాణ స్వీకారం చేసినప్పుడు రెండు ఛానళ్లలో ఏదో వెటకారంగా సన్నివేశం వేస్తే... వాటిని ఏడాది పాటు రాష్ట్రంలో బ్యాన్ చేశారని చెప్పారు. బీఆర్ఎస్ హయాంలో చాలా మంది జర్నలిస్టులను జైళ్లలో పెట్టారని... ఇప్పుడు అరెస్ట్ చేసిన మహిళపై గతంలో ఎస్సీ, ఎస్టీ కేసు పెట్టారని తెలిపారు. 'ఎవరు జర్నలిస్టు అని జర్నలిస్టులను నేను ఈ వేదిక మీద నుంచి అడుగుతున్నాను. ఐ అండ్ పీఆర్, డీఏవీపీ ఆమోదించిన పత్రికలు, ప్రసార సాధనాలు ఇచ్చే ఐడీ కార్డులు ఉన్నోళ్లు జర్నలిస్టులా? లేదా ఎవడు పడితే వాడు ఏదో ఒక యూట్యూబ్ పెట్టుకుని మమల్ని ఇష్టారీతినా మాట్లాడేవాడు జర్నలిస్టులా?. ప్రజా జీవితంలో ఉన్నామని ఓపిక పడుతున్నాం... రక్తం మరిగిపోతుంది... కుటుంబ సభ్యులను అంతేసి మాటలు అంటుంటే మీరు అసలు మనుషులేనా?. మీకు భార్య, బిడ్డలు, తల్లిదండ్రులు లేరా?. మీ అమ్మనో, చెల్లినో, భార్యనో ఈ రకంగా మాట్లాడితే వింటారా అని ట్విట్టర్‌లో పోస్టు పెట్టినోడిని, అరెస్ట్‌ను ఖండించినోడిని నేను అడుగుతున్నాను. నా భార్యను, నా బిడ్డను తిడితే నాకు బాధ కలుగుతుంది. ఒక ఆడబిడ్డను అవమానిస్తే నీకు నొప్పి కలగడం లేదా?, అలాంటి వారు ఏ సంస్కృతిలో ఉన్నారు?'అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.

## పర్యావరణ చట్టాలకు విరుద్ధంగా రాయలసీమ

# ప్రాజెక్టును ప్రారంభించారు

- ఇది కాంగ్రెస్ ప్రభుత్వం సాధించిన విజయమన్న ఉత్తమ్ కుమార్ రెడ్డి
- ఈ అంశంపై కేంద్రాన్ని పలుమార్లు కలిసి ఫిర్యాదు చేసినట్లు వెల్లడి
- తెలంగాణలో కీలక సమయంలో అధికారంలోకి వచ్చాం- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



**హైదరాబాద్,మార్చి15,(నిజం చెపుతాం) ఆంధ్రప్రదేశ్ నిర్మించ తలపెట్టిన రాయలసీమ ఎత్తిపోతల పథకానికి కేంద్ర ప్రభుత్వం పర్యావరణ అనుమతులను నిరాకరించిందని, ఇది కాంగ్రెస్ ప్రభుత్వం సాధించిన విజయమని తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. కృష్ణా జలాలతో ఆంధ్రప్రదేశ్ రాయలసీమ ఎత్తిపోతలను నిర్మించాలని భావించిందని ఆయన అన్నారు.అయితే, అంతర్ రాష్ట్ర నిబంధనలను ఉల్లంఘించి ఏపీ ప్రభుత్వం నిర్మాణం చేపట్టిందంటూ పలుమార్లు కేంద్రానికి ఫిర్యాదులు చేశామని మంత్రి తెలిపారు.**

తెలంగాణ రాష్ట్ర నీటి పారుదల ముఖ్య కార్యదర్శి రాహల్ బొజ్జా కేంద్రానికి లేఖ రాశారని గుర్తు చేశారు. కేఆర్ఎంబీ, అపెక్స్ కౌన్సిల్ అనుమతులు లేకుండా ఈ ప్రాజెక్టు నిర్మించాలన్నది ఆంధ్రప్రదేశ్ లక్ష్యమని అన్నారు. పర్యావరణ చట్టాలకు విరుద్ధంగా ఈ ప్రాజెక్టును ప్రారంభించారని పేర్కొన్నారు.తెలంగాణలో కీలక సమయంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని ఆయన అన్నారు. కృష్ణా జలాల్లో వాటాను కాపాడుకోవడానికి చర్యలు తీసుకుందని చెప్పారు. కేంద్ర పర్యావరణ శాఖ మంత్రితో వ్యక్తిగతంగా మాట్లాడి సమగ్రంగా వివరించినట్లు చెప్పారు. ఫిబ్రవరి 27న జరిగిన 25వ సమావేశంలో ఎస్జీటీ ఉత్తర్వులను సమీక్షించి నిబంధనలు ఉల్లంఘించినట్లు నిర్ధారించిందని తెలిపారు. కృష్ణా జలాశయాల్లో తెలంగాణ హక్కు కోల్పోకుండా చూడటంతో పాటు విధానపరమైన పోరాటం చేస్తామని స్పష్టం చేశారు.

# ఏదైనా ఉంటే రాజకీయంగా ఎదుర్కోవాలి...

- సామాజిక మాధ్యమాల్లో తప్పుడు ప్రచారం చేయవద్దని హితవు
- సోషల్ మీడియాకు హద్దు ఉండాలి
- మంత్రి సీతక్క



హైదరాబాద్,మార్చి15,(నిజం చెపుతాం) తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 'మార్చురీ' అన్న పదం ఒక వ్యక్తిని ఉద్దేశించి అన్నది కాదని మంత్రి సీతక్క అన్నారు. ఈరోజు ఆమె మీడియాతో మాట్లాడుతూ, ఏదైనా ఉంటే రాజకీయంగా ఎదుర్కోవాలని ఆమె అన్నారు. సామాజిక మాధ్యమాల్లో తప్పుడు ప్రచారం చేయడం, బాడీ షేమింగ్ చేయడం సరికాదని ఆమె హితవు పలికారు. సామాజిక మాధ్యమాల్లో కొందరు చేసిన పోస్టులతో తానూ ఇబ్బందిపడ్డానని అన్నారు.తనపై పెట్టిన పోస్టులకు మానసికంగా ధైర్యాన్ని కోల్పోయానని అన్నారు. నిజాయతీగా పని చేసే మహిళల ధైర్యాన్ని సోషల్ మీడియా దెబ్బతీస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు.

# భారతదేశంలో కర్మ సిద్ధాంతాన్ని బలంగా నమ్ముతాం

- కుటుంబాన్ని, పిల్లల్ని తిట్టారని రేవంత్ రెడ్డి బాధపడుతున్నారు...
- రేవంత్ రెడ్డి చేసిందే ఆయనకు తిరిగి వచ్చిందని వ్యాఖ్య
- కేసీఆర్ మీద చేసిన వ్యాఖ్యలకు ఆయన క్షమాపణ చెప్పాలని డిమాండ్
- మనం చేసింది మనకు తిరిగి వస్తుంది
- బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

హైదరాబాద్,మార్చి15,(నిజం చెపుతాం) తనను, తన కుటుంబాన్ని, తన పిల్లలను తిట్టారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో బాధపడ్డారని, కానీ గత ఐదారేళ్లుగా వారు చేసిన పనే ఈరోజు ఆయన మీదకు తిరిగి వెళ్లిందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. భారతదేశంలో కర్మ సిద్ధాంతాన్ని బలంగా నమ్ముతామని, మనం చేసింది మనకు తిరిగి వస్తుందని భావిస్తుంటామని పేర్కొన్నారు. అందుకే రేవంత్ రెడ్డి చేసింది ఆయనకు వాపస్ (తిరిగి) వచ్చిందని పేర్కొన్నారు.ఆయన మొదలుపెట్టిన విష సంస్కృతి తిరిగి ఆయన మెడకే



చుట్టుకుందని ఆమె అన్నారు. తద్వారా, మనం ఏది చేస్తామో అదే తిరిగి వస్తుందని ముఖ్యమంత్రి విషయం ద్వారా మనకు రుజువైందని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ సభ్యులం హుందాగా ప్రజా సమస్యలపై మాట్లాడేందుకు సిద్ధంగా ఉన్నామని అన్నారు. అందుకే, కేసీఆర్ మీద చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని, ఆ తర్వాత మాట్లాడదామని చెప్పామని వెల్లడించారు.కానీ అందుకు ముఖ్యమంత్రి అంగీకరించలేదని ఆయన తెలిపారు. ఇద్దరు జర్నలిస్టులను అరెస్టు చేశారని, కానీ రేవంత్ రెడ్డి మాట్లాడిన మాటలు ఎలా ఉన్నాయని ఆమె అభిప్రాయపడ్డారు. 'ఎవరైనా సరే నేను బట్టలూడదీసి బజారులో ఊరేగిస్తా'నని రేవంత్ రెడ్డి మాట్లాడిన ఈ రోజు చరిత్రలో బ్లాక్ డే అని ఆమె అన్నారు.



# ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలి..

- ఎమ్మెల్యేలకు కిషన్ రెడ్డి దిశానిర్దేశం
- ప్రజా సమస్యలే ప్రధాన అజెండాగా సభలో మాట్లాడాలని సూచన
- బీజేపీ ఎమ్మెల్యేలతో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సమావేశం
- కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

హైదరాబాద్,మార్చి15,(నిజం చెపుతాం) తెలంగాణ బీజేపీ ఎమ్మెల్యేలతో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సమావేశమయ్యారు. రాష్ట్ర పార్టీ కార్యాలయంలో సమావేశమైన కేంద్ర మంత్రి, శాసనసభలో అనుసరించాల్సిన వ్యూహాలపై ఎమ్మెల్యేలకు దిశానిర్దేశం చేశారు.అసెంబ్లీ సమావేశాల్లో, ఏడాదిన్నర ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలని సూచించారు. ప్రజా సమస్యలే ప్రధాన అజెండాగా సభలో మాట్లాడాలని సూచించారు. సభలో మాట్లాడేటప్పుడు భాష విషయంలో జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు.మాట్లాడాలనుకునే అంశాన్ని ముందుగానే నిర్ణయించుకోవాలని అన్నారు. ఎవరు ఏ అంశంపై మాట్లాడాలో ప్లాన్ చేసుకొని, అసెంబ్లీలో మాట్లాడే విధంగా సిద్ధం కావాలని సూచించారు.

# కేసీఆర్ అసెంబ్లీకి... రెండుసార్లు మాత్రమే వచ్చారు

- 2023 డిసెంబర్ నుంచి 2025 ఫిబ్రవరి వరకు రెండురోజులే సభకు వచ్చారన్న సీఎం
- శాసనసభ్యులు కూడా ప్రభుత్వ ఉద్యోగులేనని సుప్రీంకోర్టు తెలిపిందని వెల్లడి
- కేసీఆర్ కనీసం నియోజకవర్గ పర్యటనలకూ వెళ్లలేదని వ్యాఖ్య



2

# జైల్లో నా పట్ల కఠినంగా వ్యవహరించారు...

- ఇందిరాగాంధీ హయాంలో తనను జైల్లో పెట్టారన్న అమిత్ షా
- వారం రోజులు జైల్లో ఉంటే భౌతికంగా దాడి చేశారన్న అమిత్ షా
- కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు నిర్బంధాలను ఎదుర్కొన్నామన్న కేంద్ర మంత్రి
- బీజేపీ అధికారంలోకి వచ్చాక అసోంలో శాంతిభద్రతలు మెరుగయ్యాయన్న అమిత్ షా



2

## కేసీఆర్ రెండుసార్లు అసెంబ్లీకి వచ్చి రూ.57 లక్షల వేతనం తీసుకున్నారు:

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పటి నుండి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అసెంబ్లీకి రెండుసార్లు మాత్రమే వచ్చారని, కానీ ప్రతిపక్ష నేతగా ఆయన తీసుకున్న జీతభత్యాలు రూ. 57,84,124 అని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శించారు. 2023 డిసెంబర్ నుంచి 2025 ఫిబ్రవరి వరకు దాదాపు పదిహేను నెలల పాటు జీతభత్యాలు తీసుకున్నారని తెలిపారు. శాసనసభ్యులు కూడా ప్రభుత్వ ఉద్యోగులేనని సుప్రీంకోర్టు తెలిపిందని గుర్తు చేశారు.లక్షల రూపాయల జీతం తీసుకొని రెండు రోజులు మాత్రమే సభకు రావడాన్ని ఆయన తప్పుబట్టారు. నియోజకవర్గ స్థాయిలో, రాష్ట్ర స్థాయిలో ఎక్కడా పర్యటనలకు కూడా వెళ్లలేదని ముఖ్యమంత్రి అన్నారు. ప్రజా సమస్యలపై చట్టసభల్లో ప్రస్తావించిన సందర్భాలు కూడా లేవన్నారు. కరోనా సమయంలో ఇంటి నుంచి పని చేసేందుకు వెసులుబాటు ఉండేదని, కానీ ఇప్పుడు అది కూడా లేదని ఎద్దేవా చేశారు. రాజకీయాల్లో వర్క్ ఫ్రమ్ హెూమ్, వర్క్ ఫ్రమ్ ఫాం హౌస్ ఏమైనా ఉందా? అని చురక అంటించారు

## జైల్లో నా పట్ల కఠినంగా వ్యవహరించారు: అమిత్ షా

ఇందిరాగాంధీ హయాంలో ఆమెకు వ్యతిరేకంగా విద్యార్థులమంతా కలిసి ఆందోళన నిర్వహించామని, ఆ సమయంలో తాను వారం రోజులు జైల్లో ఉన్నానని కేంద్ర మంత్రి అమిత్ షా అన్నారు. తన పట్ల కఠినంగా వ్యవహరించారని, తనపై భౌతికంగా దాడి చేశారని ఆరోపించారు. అసోంలోని డెర్గావ్‌లో గల లచిత్ బర్ఫుకాన్ పోలీస్ అకాడమీ ప్రారంభోత్సవం సందర్భంగా అమిత్ షా మాట్లాడుతూ, అసోంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు నిర్బంధాలను ఎదుర్కొన్నానని అన్నారు.కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు అసోంలో శాంతికి ఏమాత్రం కృషి చేయలేదని విమర్శించారు. తాము అధికారంలోకి వచ్చిన పదేళ్లలో రాష్ట్రంలో శాంతిభద్రతలు మెరుగయ్యాయని అన్నారు. పది వేల మంది యువత ఆయుధాలను వీడి జనజీవన స్రవంతిలో కలిశారని పేర్కొన్నారు. మొఘలుల దాష్టీకాలను, సామ్రాజ్యవాదాన్ని ఎదుర్కొన్న లచిత్ బర్ఫుకాన్ పేరును పోలీస్ అకాడమీకి పెట్టడం హర్షణీయమన్నారు. చరిత్రను కేవలం అసోంకు మాత్రమే పరిమితం చేయకుండా దేశవ్యాప్తంగా తెలియజేయాల్సి ఉందని అన్నారు.

## సింగంపల్లి సొసైటీ అధ్యక్ష పదవి రేసులో వీరమణికంఠ!?



తూర్పుగోదావరి జిల్లా (రంగంపేట) మార్చి 15...,నిజం చెపుతాం న్యూస్..రంగంపేట మండలం సింగపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్ష పదవికి తాను పోటీ పడుతున్నట్లు దొడ్డిగుంట గ్రామానికి చెందిన జనసేన నాయకుడు అడపాల వీర మణికంఠ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ మద్దతు తనకు లభిస్తుందని ఆ ప్రకటనలో ఆశాభావం వ్యక్తం చేశారు. అయితే రంగంపేట సింగంపల్లి సొసైటీలు ఆసక్తికరంగా మారిన వేళ పోటీలో ఎవరెవరు ఉంటారు? ఎవరికి నాయకుల మద్దతు దక్కుతుంది? ఎవరు చివరికి విజేతగా నిలుస్తారనే అంశాలకు రాబోయే కాలమే సమాధానం చెప్పాలని రాజకీయ పరిశీలకులు, స్థానిక ప్రజానీకం భావిస్తున్నారు.

## 16న సిపిఎం ఆధ్వర్యంలో మంచి ఆహారపు అలవాట్లు, అవయవ దానం ప్రాధాన్యతపై సదస్సు

కాకినాడ, మార్చి 15 (నిజం ప్రతినిధి): కమ్యూనిస్టు ఉద్యమ నేత, ప్రముఖ ఉద్యోగ కార్మిక సంఘాల నాయకులు కీర్తిశేషులు వాసంశెట్టి సూర్యారావు ఆరో వర్ధంతి సందర్భంగా మార్చి 16 ఆదివారం మంచి ఆహారపు అలవాట్లు, శరీర, అవయవ దానం ప్రాధాన్యతపై స్థానిక ఇంద్రపాలెం కేఎస్ రోడ్ లో సదస్సు నిర్వహిస్తున్నట్టు సిపిఎం పార్టీ కాకినాడ రూరల్ మండల కమిటీ ఒక ప్రకటనలో తెలియజేసింది. ఈ మేరకు పార్టీ కన్వీనర్ తిరుమలశెట్టి నాగేశ్వరరావు ఒక ప్రకటన విడుదల చేస్తూ సూర్యారావు జీవిత కాలం ప్రజాసేవకు అంకితమై అనేక కార్మిక ఉద్యమాలు, ఉద్యోగ ఉద్యమాలు నిర్వహించి మంచి ప్రజా సేవకుడుగా ప్రజల చేత మన్ననలు పొందారని కొనియాడారు. ఆయన మరణానంతరం ఆయన కోరికపై వైద్య విద్యార్థుల విద్యా పరిశోధనల కోసం ఆయన దేహాన్ని స్థానిక వైద్య కళాశాలకు అందజేశారని, నిరంతరం ప్రజలకు మంచి ఆహారపు అలవాట్లు ఉండేలా బోధన చేసేవారని ఆయన ఆశయాల సాధనలో పార్టీ కృషి చేస్తుందని అందులో భాగంగానే ఈ సంవత్సరం ప్రజలు తీసుకునే మంచి ఆహారం ఎలా ఉండాలని అంశం, సామాజిక బాధ్యతలో భాగంగా మరణాంతరం శరీర అవయవ దానం ప్రాధాన్తనం వివరించి ప్రజల్లో చైతన్యం తీసుకురావడం కోసం సదస్సు నిర్వహిస్తున్నామని తెలియజేశారు. ప్రముఖ డైటీషన్ ఏ . సురేంద్రబాబు ఆహారపు అలవాట్లపైనా, శరీరం – అవయవ దానంపై ప్రముఖ సంఘ సేవకులు లయన్ బాదం బాలకృష్ణ ఉపన్యాసిస్తారని తెలిపారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథులుగా సత్యా స్కాన్ సెంటర్ అధినేత డాక్టర్ కాదా వెంకటరమణ, సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి కరణం ప్రసాదరావు హాజరవుతారని తెలిపారు. ప్రజలు హాజరై కార్యక్రమం జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.

# మా వాహనాలు మాఇష్టం...

### - ఎక్కడ పడితే అక్కడ వాహనాల పార్కింగ్
### - పట్టించుకోని మున్సిపల్,పోలీస్ శాఖలు

మచిలీపట్నం,మార్చి15,నిజం న్యూస్ కృష్ణా జిల్లా బ్యూరో కృష్ణా జిల్లా ప్రధాన కేంద్రం మచిలీపట్నంలో రోజు రోజుకు ట్రాఫిక్ సమస్య పెరిగి పోతోంది.సరైన చర్యలు తీసుకోక పోవటంతో ఎవరి ఇష్టారాజ్యం వారిదే అన్నట్లు వాహనాలను ప్రధాన రోడ్లపై ఇష్టం వచ్చినట్లు అడ్డగోలుగా నిలిపివేస్తున్నారు.ద్విచక్ర వాహనాలు పార్కింగ్ చేస్తే సర్దుకు పోవచ్చు,కానీ భారీ వాహనాలను సైతం వ్యాపారాల నిమిత్తం నిలిపివేస్తున్నారు.కోనేరు సెంటర్ చుట్టూ వ్యాపార సముదాయాలు వున్నాయి.సరుకులు ఎగుమతి,దిగుమతుల నిమిత్తం ప్రతిరోజూ లారీలు,ఆటోలు వస్తుంటాయి.షాపులు తెరిచిన దగ్గర నుండి ఏదో ఒక షాపు వద్దకు సరుకు దింపటానికి లారీలు,గూడ్స్ ఆటోలు వస్తుంటాయి.అసలే ఇరుకు రోడ్లు ,దానికి తోడు ట్రాఫిక్ సమస్య ఎప్పుడూ చూసినా ఇబ్బందులే. సంవత్స రాలు తరబడి ఇదే తంతు. అటు మున్సిపల్ అధికారులు కానీ,ఇటు పోలీస్ శాఖ గాని సరైన చర్యలు తీసుకోవటంలేదు.ప్రధానంగా బెల్లం కొట్టు సందు,బొగ్గు కోట్ల సందు,పెద్ద తల నొప్పిగా మారాయి.ఉదయం,సాయంత్రం వేళల్లో లారీలు రోడ్లపై నిలిపి సరుకు దిగుమతులు చేస్తుంటారు.ఈ సందుల్లోకి వెళ్లాలంటే నరకమే నని ప్రజలు వాపోతున్నారు.పనులు నిమిత్తం ప్రతిరోజూ చుట్టూ ప్రక్కల గ్రామాలనుండి వేలసంఖ్యలో ప్రజలు వస్తుంటారు.ఎప్పుడూ చూసినా ఈ ప్రాంతం సందడి గానే కనిపిస్తుంది.పట్టణానికి ప్రధాన కూడలి కావటంతో రద్దీ ఎక్కువ.నిత్యం వాహనాలు వేల సంఖ్యలో తిరుగు తుంటాయి.రోడ్లు సైతం చాలా ఇరుకు.ఇటువంటి పరిస్థితుల్లో ట్రాఫిక్ ఇబ్బందులు ఎదురవుతాయి.కానీ దీనిని నియంత్రించటానికి పోలీస్ శాఖ తగిన చర్యలు తీసుకోవటం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు.రోడ్లపై భారీ వాహనాలను నిలుపు తుంటే ఎందుకు వూరు కంటున్నారని ప్రశ్నిస్తున్నారు.అసలే చిరు వ్యాపారస్తులు ఆక్రమణలతో రోడ్లు ఇరుకుగా వుంటున్నాయి.పైగా కార్లు,ఆటోలు,లారీలు



ఎక్కడపడితే అక్కడ నిలిపివెస్తున్నారు.సమస్యను పరిష్కరించాల్సిన పోలీస్ శాఖ పట్టించుకోవటం లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా రోడ్లపై భారీ వాహనాలను నిలిపి వుంచేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# పెదపూడిలో స్వర్ణంధ్ర స్వచ్ఛ కార్యక్రమం నిర్వహించిన ఈఓపిఆర్ఆర్డి

నిజం చెపుతాం పత్రిక స్పెషల్ బ్యూరో(కాకినాడ జిల్లా):కాకినాడ జిల్లా, అనపర్తి నియోజకవర్గం, పెదపూడి మండలం లో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమములో భాగంగా పెదపూడి గ్రామంలో సర్పంచ్ కావాలా కృష్ణమూర్తి ఆధ్వర్యంలో, మండల కూటమి నాయకులు పుట్ట గంగాధర్ చౌదరి, ఆరుమిల్లి అమ్మన్న చౌదరి, ఆరుమిల్లి వాసు సారధ్యంలో గ్రామస్తులు పాల్గొనంగా, పెదపూడి లో గల చెత్త నుండి సంపద కేంద్రం వద్ద గ్రామసభ నిర్వహించారు. సదర గ్రామసభలో పంచాయతీల విస్తరణాధికారి ఎం ఎస్ ఎన్ రెడ్డి ఆధ్వర్యంలో, సచివాలయం కార్యదర్శి ఉషా రాణి సమక్షంలో అన్ని విభాగాల ఉద్యోగస్తులు మాట్లాడారు. స్వర్ణాంధ్ర స్వచ్ఛ్ ఆంధ్ర మూడవ శనివారం కార్యక్రమంలో భాగంగా పెదపూడి గ్రామంలో సేకరించిన చెత్త నుండి, సంపద కేంద్రం వద్ద జరుగుతున్న పరిణామక్రమాన్ని అంతా వచ్చిన ప్రజలకు వివరించారు. చెత్త ఒక సంపదగా మార్చే ప్రక్రియ జరుగుచున్నందున ప్రజలందరూ సహకరించి తడి చెత్తను పొడి చెత్త, తడి చెత్తగా వేరువేరుగా విభజించి ఇవ్వాలని ఆయన పేర్కొన్నారు. తడి చెత్త డస్ట్ బిన్ లోను, పొడి చెత్త ఒక బ్యాగ్ లోను వేసి ఇవ్వాలని ఇందువల్ల గ్రామం అంతా పరిశుభ్రంగా ఉంటుందని విస్తరణాధికారి తెలియచెప్పారు. అలాగే సింగిల్ యూజ ప్లాస్టిక్ విటనాడాలని దాన్ని ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం బ్యాన్ చేయాలని వివరించారు సింగల్ యూస్ ప్లాస్టిక్ కవర్లను ఉపయోగించడం వల్ల క్యాన్సర్లు వస్తున్నాయని అందులో వేడి టీ సాంబార్లు, కర్రీలు వేసి ప్యాక్ చేయకూడదని విశదకరించారు. గ్రామ అభివృద్ధి కొరకు గ్రామ ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలని, ఆ ఆరోగ్యం ఉండాలి అంటే ప్రజలందరూ పారిశుధ్య నియమ నిబంధనలను పాటించాలని ఏ వస్తువు పడితే, ఆ వస్తువుల్ని ప్లాస్టిక్ లు, మురికి కాలువలో విసిరి వేయకూడదని, అటువంటివి ఉంటే క్లాత్ మిత్రాలకు అందజేయాలని ఆయన తెలిపారు. అప్పుడే స్వచ్ఛ పెదపూడి సాధ్యమవుతుందని, అందరూ కూడా కలిసి ఈ కార్యక్రమాన్ని నిరంతరము కొనసాగించాలని ప్రతిజ్ఞ



చేయించి, అక్కడున్న సోదరీ సోదరీమణులచే వీధులు తాను శుభ్రం చేస్తూ అందరి చేత పరిశుభ్రం చేయించారు.

# అన్నమయ్య గరిమెళ్ళ కీర్తనలు భక్తితత్వం కలిగిస్తాయి ...

### - శ్రీవారి 76వ జపయజ్ఞ పారాయణ నిర్వహించిన స్వయంభూ కాకినాడ భోగిగణపతి పీఠం

కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( రామరాజు) మార్చి 15 :-ఆధ్యాత్మిక కార్యకలాపాల్లో భజన-సంకీర్తన భక్తితత్వం కలిగిస్తాయని దక్షిణా పథంలో వీటికి ఆద్యుడుగా నిలిచిన అన్నమయ్య 14వ శతాబ్దంలో తిరుమల తిరుపతి వేంకటేశ్వర స్వామి వారికి 32వేల సంకీర్తనలు సృష్టించడం వలన గరిమెళ్ళ బాలకృష్ణ ప్రసాద్ వంటి అమర గాయకుల స్వరాలు శ్రీవారి భక్తులను తరింప జేస్తున్నాయని కాకినాడ స్వయంభూ భోగి గణపతి పీఠం పేర్కొంది. శ్రీవారి 76వ జపయజ్ఞ పారాయణ సందర్భంగా కాకినాడ సూర్యారావు పేట దూసర్లపూడి వారి వీధిలోని గణపతి పీఠంలో శనివారం ఉదయం ఏడుకొండల స్వామి వారికి ఏడు వారాల సప్తగిరుల దీపాలతో ప్రత్యేక పూజలు చేశారు. తాళ్ళపాక అన్నమాచార్యులు (అన్నమయ్య) గరిమెళ్ళ



బాలకృష్ణ ప్రసాద్ (తితిదే ఆస్థాన గాయకుడు) పద సంకీర్తన చేస్తున్న శ్రీవారి చిత్రపటం పూజా కార్యక్రమాల్లో ప్రత్యేకం గా అలరించింది. పీఠం వ్యవస్థాపక ఉపాసకు లు దూసర్లపూడి రమణరాజు మాట్లాడుతూ శ్రీవారి అనుగ్రహం పొందేందుకు అన్నమయ్య సంకీర్తనలు ఆస్వాదించడం ద్వారా భక్తితత్వాన్ని అలవర్చు కోవచ్చన్నారు. మూర త్వం లేని భక్తి తత్వం వుంటే మానవ జీవితంలో క్రమశిక్షణ అత్యుత్తమ జీవన స్థితిగతులు సాధించ గలుగుతామన్నారు. అన్నమయ్య ఆత్మగా గరిమెళ్ళ కు భారత ప్రభుత్వం పద్మ విభూషణ్ కీర్తిని అంకితం చేయాలన్నారు. శ్రీవారి ఉత్సవ సమితి సభ్యులు పండ్ల రసాలతో అభిషేకించిన తీర్థాన్ని ఏడువారాల దీపారాధకులకు పసుపు కుంకుమ తాంబూలాలతో పంపిణీ చేశారు. అన్నమయ్య గరిమెళ్ళ పదసంకీర్తన చేస్తున్న శ్రీవారి చిత్రపటానికి పూజలు నిర్వహించిన గణపతి పీఠం.

# నిలబడ్డాం.. రాష్ట్రంలో, దేశంలో ఎన్డీఏని నిలబెట్టాం

కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ నిజం బ్యూరో( రామరాజు) మార్చి 15 :-ఆత్మవిశ్వాసం ఆకాశానికి చేరిన నేత ఎలా మాట్లాడతారో పవన్ కల్యాణ్ జయకేతనం సభలో అలాగే మాట్లాడారు. 2104లో ఒక్కడ్నె కదిలి పార్టీ పెట్టి.. ఓటమికి భయపడకుండా%ొ%పోరాటం చేసి 2024జనసేనతో పాటు నలభై ఏళ్లు టీడీపీని అలాగే.. రాష్ట్రంలో, దేశంలో ఎన్డీఏను నిలబెట్టామని సగర్వంగా ప్రకటించుకున్నారు. తెలంగాణ జనసేనకు జన్మస్థలమని.. ఏపీ కర్మస్థలమన్నారు. జనసేన పార్టీకి తమిళనాడులోనూ ఆదరణ ఉందన్నారు. తన తెలుగు స్పీచ్‌లు తమిళులు చూస్తున్నారని తెలిసిందన్నారు. అలాగే మహారాష్ట్ర, కర్ణాటకల్లోనూ జనసేనకు అభిమానులు ఉన్నారని పవన్ చెప్పారు.2019లో ఓడిపోయినప్పుడు అసెంబ్లీ గేటును కూడా తాకనివ్వబోమని తొడలు కొట్టారన్నారు. ఇప్పుడా తొడలను బద్దలు కొట్టామన్నారు. వంద శాతం స్ట్రైక్ రేట్ సాధించి దేశం అంతా మన వైపు తిరిగి చూసేలా చేశామన్నారు. కరెంటు షాక్ తగిలి చనిపోబోయిన తనకు కొండగట్టు ఆంజనేయ దీవెన, ప్రజల దీవెనతో తెలంగాణ పునర్జన్మ ఇచ్చిందన్నారు. మహారాష్ట్రలో రాజకీయ అభిమానులు ఉంటారని వెళ్లేంత వరకు తెలియదన్నారు మనం ప్రచారం చేసిన ఒక్కసీటు తప్ప అన్ని ప్రాంతాల్లో గెలిచింది ఎన్డీఏ అని గుర్తు చేసుకున్నారు. భగవంతుడు రాసిన రాత వల్లే రాజకీయాలు చేస్తున్నానని ఇదంతా భగవంతుడు మాయ తప్ప నాది కాదని తెలుసన్నారు. నాలోని భావతీవ్రత పార్టీ పెట్టేలా చేసిందిన్నారు.భారతదేశానికి బహుభాషా విధానం మంచిదన్నారు. తమిళనాడు సహా అందిరకీ ఒకే విధానం ఉండాలన్నారు. సగటు మధ్యతరగతి మనిషిగా బతకడమే తన కోరిక అని ఫలితం ఆశించకుండా పదకొండేళ్లుగా పార్టీని నడుపుతున్నానన్నారు. ఆ కష్టాలన్నింటికీ జయకేతనం సంతృప్తినిచ్చిందన్నారు. కొందరు అభిమానులు ఓజీ ఓజీ అని నినాదాలు చేశారు. దీంతో పవన్ కల్యాన్ వారిని వారించే ప్రయత్నం చేశారు. ఈ సభలో సినిమా గురించి మాట్లాడం సరికాదని హితవు చెప్పారు. ఇక్కడ జనసైనికులు ప్రాణాలు



తెగించి పోరాటం చేసినవాళ్లు. 450 మంది పైగా జనసైనికులు సిద్ధాంతాలు నమ్మి చనిపోయారు. వారి గౌరవం కోసం.. మనం సినిమాలు ఇక్కడ మాట్లాడవద్దన్నారుజనసేన ఆవిర్భావ దినోత్సవాన్ని ప్రణాళిక ప్రకారం నిర్వహించారు.పెద్దఎత్తున అభిమానులు హాజరయ్యారు.

# ప్రజలను చైతన్య పరిచేందుకు విభూది సహెూదరుల వినూత్న ప్రదర్శన....

కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( రామరాజు) మార్చి 15:- ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి కాకినాడ ఈఈ ఆదేశాల మేర రాజమహేంద్రవరం కళాకారులు విభూతి బ్రదర్స్ కళాజాత బృందం వారు కాకినాడ వలసపాకల జంక్షన్ ఆర్ టి ఓ రోడ్డు లో ర్యాలీ నిర్వహించారు అలాగే రమణయ్యపేట రైతు బజారు శారదా దేవి గుడి నంది బొమ్మ సెంటర్ ఆర్టిసి కాంప్లెక్స్ రైతు బజారు పలుచోట్ల ఈ కార్యక్రమం వీధి నాటిక మ్యాజిక్ షో జానపద గీతాలు ప్రదర్శన చేశారు. ఒకసారి వాడి పారేసే ప్లాస్టిక్ వస్తువులను పూర్తిగా నిషేధం చేయడానికి ప్రజలు కలసికట్టుగా రావాలని ప్రజల సహకరించాలని ప్లాస్టిక్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పిలుపుమేర రాష్ట్రవ్యాప్తంగా ఈ కార్యక్రమాలు చేస్తున్నట్టు వారు తెలిపారు.



# స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర...



కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( రామరాజు) మార్చి 15 :- స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమము ఈరోజు ఉదయం కాకినాడ జిల్లా పోలీస్ కార్యాలయం లో కాకినాడ జిల్లా ఎస్పీ శ్రీ జి.బిందు మాధవ్, ఐపీఎస్., వారి ఆధ్వర్యంలో జరిగినది. జిల్లా పోలీస్ కార్యాలయం ఆవరణను శుభ్రపరచి మొక్కలు నాటినారు. కాకినాడ జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని పోలీస్ స్టేషన్లు, ఆఫీసులు శుభ్రపరచి, మొక్కలు నాటినారు. కాకినాడ జిల్లా పోలీస్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు, అదనపు ఎస్పి ఏ.ఆర్ శ్రీ శ్రీనివాస రావు, కాకినాడ ఎస్ డి పి ఓ ఏ ఎస్ పి శ్రీ మనీష్ దేవరాజ్ పాటిల్, ఐపీస్., ట్రైనీ ఏ ఎస్ పి కుమారి.సుస్మిత, ఐపీస్., డీస్పీ ఏ ఆర్ శ్రీ శ్రీహరి, రిజర్వ్ ఇన్స్పెక్టర్స్ శ్రీ వెంకటరావు, శ్రీ నరసింహమూర్తి, పట్టణ ఇన్స్పెక్టర్,లు ట్రాఫిక్ ఇన్స్పెక్టర్లు, సిబ్బంది పాల్గొ న్నారు.

# స్వర్ణాంధ్ర స్వచ్ఛంద్ర కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు మరియు అధికారులు



(నిజం చెపుతాం)బాపట్ల మండలం సూర్యలంకలో స్వర్ణాంధ్ర -స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో రాష్ట్ర ఇంటర్మీడియట్ బోర్డ్ కార్యదర్శి మరియు బాపట్ల జిల్లా స్పెషల్ ఆఫీసర్ కృతికా శుక్ల ,జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి గ, జిల్లా ఎస్పీ తుషార్ డూడి తో కలిసి బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ప్రకార్ జైన్ , బావుడా చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు , బాపట్ల పట్టణ మున్సిపల్ కమిషనర్ రఘునాథ రెడ్డి , యం.ఆర్.ఓ. సలీమా , బాపట్ల పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గొలపల శ్రీనివాసరావు , బాపట్ల మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ముక్కామల సాంబశివరావు ,బాపట్ల పట్టణ బిజేపి అధ్యక్షులు బి.బాల నారాయణ బాపట్ల మండల బిజేపి అధ్యక్షులు ఏ.శ్రీరామయ్య మరియు తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలోఎంపీటీసీ తాండ్ర సాంబశివరావు



బాపట్ల (నిజం చెపుతాం)బాపట్ల జిల్లా కర్లపాలెం మండలం నల్లమోతు వారి పాలెం గ్రామం లో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛత దివస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపీటీసీ సభ్యులు మరియు బాపట్ల జిల్లా మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు తాంద్ర సాంబశివరావు మాట్లాడుతూ స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛత దివస్ కార్యక్రమాన్ని ప్రజలలోకి బలంగా తీసుకెల్లగలిగినప్పుడే గౌరవ ముఖ్యమంత్రి శ్రీ చంద్ర బాబు కలలు గనే స్వర్ణాంధ్ర సాకారమవుతుందని తెలియ జేశారు. గ్రామాలలోని వీధులను శు భ్ర ప్రచుకోవటం తో పాటు ముఖ్యంగా విద్యార్థులు ఆడుకునే పాఠశాలల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచే విధంగా చర్యలు తీసుకోవాలని పంచాయతీ సెక్రటరీ కి సూచించారు. ప్లాస్టిక్ వాడకం వలన కలిగే నష్టాలను ప్రజలకు వివరించారు. అనంతరం సచివాలయం సిబ్బందితో పాటు ప్రజలచేత స్వచ్ఛత దివస్ ప్రతిజ్ఞ చేసి, గ్రామంలో స్వచ్ఛత దివస్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సెక్రటరీ పి వేంకటేశ్వర రావు, గ్రామ పెద్దలు మాడా శ్రీనివాసరావు, టిడిపి ఇన్చార్జి మునిపల్లె చిన్న, జనసేన ఇన్చార్జి గరిగంటి శ్రీనివాసరావు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం వేడుకల్లో బాపట్ల జిల్లా అధికారులు

బాపట్ల ( నిజం చెపుతాం)బాపట్ల జిల్లాలో ఘనంగా జరిగిన ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం వేడుకలు. కల్తీ పదార్థాలకు దూరంగా విద్యార్థులుండాలని డిఎస్ఓ ఇ.బి. విలియమ్స్ కోరారు. రాష్ట్ర పౌర సరఫరాల కమిషన్ వారి ఉత్తర్వుల మేరకు ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవ వేడుకలు జిల్లా పరిషత్ హైస్కూల్, వెదుళ్ళపల్లి, బాపట్ల జిల్లా నందు నిర్వహించడం జరిగింది. ముఖ్య అతిధిగా డిఎస్ఓ ఇ.బి. విలియమ్స్ హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ వినియోగదారుల సంఘాల సమాఖ్య చైర్మన్ మరియు జిల్లా వినియోగదారుల సమాచార కేంద్రం కన్వీనర్ డి. ఇమ్మానియేలు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, వినియోగదారులు పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని, ప్రకృతి వనరులను రక్షించాలని, ఆహార పదార్థాలను వేస్ట్ చేయకూడదని, విద్యార్థులు రంగులు, రసాయనాలతో కూడిన కల్తీ పదార్థాలను తిని అనారోగ్యానికి లోనుకాకుండా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఫుడ్ సేఫ్టీ అధికారి ప్రణీత్ కల్తీ పదార్థాలపై అవగాహన కల్పించారు. తూనికలు కొలతల శాఖ నుండి రామ్ దాస్, కె. నాగేశ్వరరావు పాల్గొని, తూనికలు కొలతల గురించిన స్టాల్ ద్వారా జాగ్రత్తలపై అవగాహన కల్పించారు.

# స్వర్ణాంధ్ర లక్ష్యం ఆవశ్యకతను ప్రతి ఒక్కరూ గ్రహించాలి

**- మాజీమంత్రి ప్రత్తిపాటి.**

చిలకలూరిపేట నియోజకవర్గ ప్రతినిధి రావిపాటి రాజా (నిజం న్యూస్) మార్చి:15- ప్లాస్టిక్ వాడకం వల్ల కలిగే అనర్థాలు వివరించి, ప్రజలకు స్వయంగా జూట్ సంచులు పంపిణీ చేసిన మాజీమంత్రి : ప్రత్తిపాటి. రోగాలు, వ్యాధులు రాకుండా ఉండాలంటే చుట్టూ ఉండే వాతావరణం స్వచ్ఛంగా ఉండాలి : ప్రత్తిపాటి%ॐ%ప్రజలు స్వచ్ఛాంధ్ర : స్వచ్ఛ చిలకలూరిపేట కార్యక్రమాన్ని తమ బాధ్యతగా భావించాలని, ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని, తడి-పొడిచెత్తను వేరుచేసి పారిశుధ్య కార్మికులకు అందించాలని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు సూచించారు. శనివారం పట్టణంలోని కళామందిర్ సెంటర్లో జరిగిన స్వచ్ఛాంధ్ర- స్వర్ణాంధ్ర కార్యక్రమలో ప్రజల్ని ఉద్దేశించి మాట్లాడిన మాజీమంత్రి ప్రత్తిపాటి, స్థానిక గాంధీ పార్క్ ఆవరణలో చెత్తను తొలగించడంతో పాటు, స్థానిక మార్కెట్లో తిరుగుతూ, వ్యర్థాలను రోడ్లపై వేయడంవల్ల కలిగే అనర్థాలను వ్యాపారులు, ప్రజలకు తెలియచేశారు. రాష్ట్రంలో ప్లాస్టిక్ వాడకాన్ని దశలవారీగా తగ్గించాలని ప్రభుత్వం నిర్ణయించిందని, ఆ దిశగా పట్టణ మున్సిపల్, పోలీస్ అధికారులు కఠినంగా వ్యవహరించాలన్నారు. స్వయంగా జూట్ క్యారీ బ్యాగులను పంపిణీ చేసిమరీ, ప్లాస్టిక్ వాడకం వల్ల కలిగే అనర్థాలను ప్రత్తిపాటి ప్రజలకు తెలియచేశారు. ప్లాస్టిక్ తో పాటు చెత్తను రోడ్లపై వేయకుండా ప్రజలు తమకు తాముగా ఆలోచించుకునేలా వినూత్నంగా వారిలో చైతన్యం తీసుకురావాలన్నారు. డ్వాక్రా, మెప్మా సిబ్బంది ప్రజలతో మాట్లాడి, స్వచ్ఛ చిలకలూరిపేట లక్ష్యాలను వారికి వివరించాలన్నారు, ప్రజలు సహకరిస్తే రాష్ట్రంలోనే చిలకలూరిపేట మున్సిపాలిటీ స్వచ్ఛాంధ్రలో అగ్రస్థానంలో నిలుస్తుందన్నారు. ఒకప్పుడు చిలకలూరిపేట మున్సిపాలిటీ రాష్ట్రానికే రోల్ మోడల్ గా నిలిచిందని, అప్పటి మున్సిపల్ కమిషనర్ బెస్ట్ కమిషనర్ గా అవార్డు కూడా తీసుకున్నారని, ఆ స్ఫూర్తితో ఇప్పుడున్న కమిషనర్ చిత్తశుద్ధితో పనిచేయాలని పుల్లారావు సూచించారు. పచ్చదనానికి కూడా మున్సిపల్ అధికారులు తగిన ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. డివైడర్ల మధ్యలో, రోడ్లపక్కన నాటిన మొక్కలు ఎండలకు ఎండిపోకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రోడ్లు, డ్రైనేజ్ ల్లో చెత్త లేకుండా చూడాలని, దోమల నివారణపై దృష్టిపెట్టాలని, వీధిదీపాలు ఏర్పాటు చేయాలని మున్సిపల్ అధికారుల్ని మాజీమంత్రి ఆదేశించారు. కొన్ని చోట్ల మందుబాబులు వీధిదీపాలు పగలగొడుతున్నారనే ఫిర్యాదులు వచ్చాయని, వారిని గుర్తించి పోలీసులు కఠినచర్యలు తీసుకోవాలన్నారు. పట్టణంలోని ఖాళీస్థలాల్లో చెత్తవేయడం తమకే ఇబ్బంది అనేది ప్రజలు గుర్తించాలని, స్థలాల యజమానులతో మాట్లాడి మున్సిపల్ అధికారులు అవి శుభ్రంగా ఉంచేలా చూడాలన్నారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు సక్రమంగా పాటించి పోలీస్ వారికి సహకరించాలని ప్రత్తిపాటి సూచించారు. సూర్య ఘర్ పథకంపై ప్రజలకు అవగాహన కల్పించి, సౌర విద్యుత్ వినియోగంలో చిలకలూరిపేట రాష్ట్రంలోనే ముందుండేలా అధికారులు కృషిచేయాలి : ప్రత్తిపాటి సూర్య ఘర్ పథకంలో భాగంగా ఇంటి పైన సోలార్ ప్యానెళ్లు ఏర్పాటు చేసే దిశగా ప్రజలు ఆలోచించాలని ప్రత్తిపాటి సూచించారు. ఎస్సీ, ఎస్టీలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తి ఉచితంగా ఈ పథకాన్ని అందుబాటులోకి తీసుకొచ్చాయన్నారు. బీసీలకు కేంద్రం ఇచ్చే రాయితీకి తోడు రాష్ట్ర ప్రభుత్వం రూ.20వేలు ఇవ్వనుందన్నారు. సూర్యఘర్ పథకం విధి విధానాలపై ప్రజలకు అవగాహన కల్పించి, లక్ష్యాలను సాధించే దిశగా అధికారులు చొరవ చూపాలని మాజీమంత్రి తెలిపారు. సూర్య ఘర్ పథకం అమలుకు సిద్ధమైన ప్రజలకు అవసరమైతే అదనపు రాయితీలు ఇచ్చేలా ప్రభుత్వంతో తానే స్వయంగా మాట్లాడతానని ప్రత్తిపాటి స్పష్టం చేశారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, కమిషనర్ శ్రీహరి, మున్సిపల్ అధికారులు, పట్టణ సీఐ రమేష్ బాబు, టీడీపీ నాయకులు షేక్ టీడీపీ కరిముల్లా, పట్టణ అధ్యక్ష కార్యదర్శులు పఠాన్ సమద్ ఖాన్ , మద్దు మాల రవి, మున్సిపల్ కౌన్సిలర్ లు మరియు మున్సిపల్ అధికారులు, పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు.



# కౌన్సిలర్లు, అధికారులు వారానికోసారి ప్రజల్ని కలిసి వారి సమస్యలు తెలుసుకోవాలి- మాజీమంత్రి ప్రత్తిపాటి...

చిలకలూరిపేట నియోజకవర్గ ప్రతినిధి రావిపాటి రాజా (నిజం న్యూస్)మార్చి:15మున్సిపాలిటీ పరిధిలో జరిగిన గ్రీవెన్స్ లో ప్రజల నుంచి అర్జీలు స్వీకరించిన ప్రత్తిపాటి. రోడ్లపై గుంతలు, డ్రైనేజ్ ల నిర్మాణం, చేపలమార్కెట్ ఏర్పాటు, కుక్కల బెడద, టిడ్కో ఇళ్ల సముదాయంలో ప్రార్థనా మందిరాల నిర్మాణ సమస్యలపై ప్రజల నుంచి అర్జీలు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం కూటమిప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలు ఫలించాలంటే, అధికారులు... స్థానిక ప్రజాప్రతినిధులు క్షేత్రస్థాయిలో నిత్యం ప్రజలకు అందుబా టులో ఉండాలని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు సూచించారు. శనివారం ఆయన పట్టణంలోని మున్సిపాలిటీలో నిర్వహించిన గ్రీవెన్స్ లో పాల్గొని ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. పట్టణవ్యాప్తంగా వివిధ వార్డుల నుంచి వచ్చిన ప్రజలతో నేరుగా మాట్లాడిన మాజీమంత్రి, వారి సమస్యల పరిష్కారం దిశగా అప్పటికప్పుడే అధికారులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పట్టణంలోని ప్రజలు తాము ఎదుర్కొంటున్న సమస్యల్ని ఫిర్యాదుల రూపంలో తన దృష్టికి తీసుకొచ్చారని, ఎక్కువగా రోడ్లు ఎగుడుదిగుడుగా, గుంతలతో ఉండటం, డ్రైనేజ్ ల నిర్మాణం, తాగునీటి సమస్యలకు సంబంధించిన ఫిర్యాదులు వచ్చాయన్నారు. ప్రజల సమక్షంలోనే అధికారులతో మాట్లాడిన మాజీమంత్రి, సమస్యల పరిష్కారానికి అధికారులకు తగు సూచనలు ఆదేశాలిచ్చారు. స్థానిక కౌన్సిలర్లు, అధికారులు వారానికోసారి వార్డుల్లో పర్యటించి, ప్రజలకు అందుతున్న సేవల్ని పరిశీలించి, వారి సమస్యలు తెలుసుకోవాలని ఈ సందర్భంగా ప్రత్తిపాటి ఆదేశించారు. గ్రీవెన్స్ లో ఇచ్చిన ప్రతి అర్జీదారుని సమస్య పరిష్కారం కావాలని, మరలా తానే స్వయంగా వారితో మాట్లాడి, వారి సంతృప్తిని తెలుసుకుంటానని ఆయన తెలిపారు. చేపలమార్కెట్ నిర్మాణ ప్లాన్ త్వరగా సిద్ధం చేయాలని అధికారుల్ని ఆదేశించిన ఆయన, 2019కి ముందు కొత్తగా చేపలమార్కెట్ నిర్మాణం చేపట్టడటం జరిగిందని, వైసీపీప్రభుత్వం రావడంతో ఆ పనులన్నీ నిలిచిపోయాయన్నారు. శివారు కాలనీలకు కూడా తాగునీరు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని, పట్టణంలో ఎక్కడా తాగునీటి ఇబ్బందులు ఉండకూడదన్నారు. పట్టణంలో కుక్కల సంచారం లేకుండా చూడాలని, వీధికుక్కల్ని పట్టి, జనావాసాలకు దూరంగా తరలించాలన్నారు. టిడ్కో ఇళ్ల సముదాయంలో ప్రార్థనా మందిరాల నిర్మాణానికి అనువైన స్థలాన్ని ఎంపిక చేయాలని అధికారులకు సూచించిన మాజీమంత్రి, అక్కడ అసాంఘిక కార్యకలపాలకు తావు లేకుండా పోలీసులు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ షేక్ రఫానీ, మున్సిపల్ కమిషనర్ శ్రీహరి, డిఈ రహీం, పట్టణ సీఐ రమేష్ బాబు, మున్సిపల్ కౌన్సిలర్లు, కూటమి నాయకులు ,అధికారులు, తదితులున్నారు.



# జిల్లాలో స్వర్ణాంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం











కాకినాడ, మార్చి 15 (నిజం ప్రతినిధి): రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నెల మూడో శనివారం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వర్ణాంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం కాకినాడ జిల్లా కలెక్టర్ కార్యాలయం నుంచి కొండయ్య పాలెం శారదా దేవి గుడి సెంట్రల్ వరకు నిర్వహించిన సైకిల్ ర్యాలీని ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ..జిల్లా ఇన్చార్జి అధికారి జి.వీర పాండ్యన్, జిల్లా కలెక్టర్ షణ్మోహన్ లతో కలిసి జండా ఊపి ప్రారంభించారు. ఈ సైకిల్ ర్యాలీలో జిల్లా ఇన్చార్జి అధికారి, జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, ట్రైనీ కలెక్టర్ హెచ్ఎస్.భావన తదితరులు ఉత్సాహంగా పాల్గొని సైకిల్ తొక్కారు.ఈ సందర్భంగా జిల్లా ఇన్చార్జి అధికారి జి. వీర పాండ్యన్ మాట్లాడుతూ స్వచ్ఛ భారత్ దిశగా దేశ ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోడీ, మన రాష్ట్రంలో శ్రీ నారా చంద్రబాబు నాయుడు స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర దిశగా చిత్తశుద్ధితో కృషి చేస్తున్నారు. విద్యార్థి దశ నుంచే విద్యార్థులు పరిశుభ్రతను అలవాటుగా చేసుకోవాలన్నారు. ఈరోజు మంచి కార్యక్రమంలో మనం అందరం కూడా భాగస్వామ్యం కావడం చాలా సంతోషంగా ఉందన్నారు. దేశవ్యాప్తంగా స్వచ్ఛభారత్ కోసం దేశ ప్రధాని పిలుపునిచ్చారు. మన రాష్ట్రంలో స్వర్ణాంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర అనే పిలుపుతో గౌ.రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రారంభించిన ఈ వినూత్నమైన కార్యక్రమం అన్ని ప్రాంతాల్లోనూ ప్రతి మాసం మూడవ శనివారం ఘనంగా జరుపుకుంటున్నాం అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావాలని ఆయన అన్నారు. పెద్ద ఎత్తున రాష్ట్రమంతా నేడు కార్యక్రమం నిర్వహించుకుంటున్నామని, ప్రజలు ఆరోగ్యంగా ఉండాలంటే స్వచ్ఛత అనేది ముందు మన వ్యక్తిగతంగా మన నుంచే ప్రారంభం కావాలిని ఆయన తెలిపారు. పారిశుద్ధ్య నిర్వహణ బాధ్యత మున్సిపల్ కార్మికులు, పంచాయతీ కార్మికులదే కాదని ఇది ప్రతి ఒక్కరి బాధ్యతని ఆయన స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరూ స్వచ్ఛతను ఒక ఉద్యమంగా తీసుకొని ఆరోగ్యాన్ని పెంపొందించుకునే విధంగా మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ జిల్లాలో స్వర్ణాంధ్ర- స్వచ్ఛఆంధ్ర కార్యక్రమం ప్రతి నెల మూడవ శనివారం సక్రమంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతినెల ఒక ప్రత్యేక అంశంపై కార్యక్రమాన్ని తీసుకొని దానిని పాటించడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ నెల సింగిల్ యూస్ ప్లాస్టిక్ ను వాడడం తగ్గించడం తద్వారా ప్రత్యామ్నాయ వస్తువుల వినియోగంపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ప్రతి నెల మూడవ శనివారం అందరూ స్వచ్ఛందంగా ఈ కార్యక్రమంలో పాల్గొనాలని కలెక్టర్ షణ్మోహన్ పిలుపునిచ్చారు.. ప్రతి ఒక్కరు ఈ కార్యాలయంలో భాగస్వామ్యం పాఠశాలలోను, తమ గ్రామంలో, తమ ఇంటి వద్ద స్వర్ణాంధ్ర కార్యక్రమంలో పాల్గొనాలని కలెక్టర్ సూచించారు. కొండయ్య పాలెం శారదా దేవి గుడి సెంటర్ వద్ద ప్లాస్టిక్ వాడకం వల్ల జరిగే అనర్థాలు, ప్రత్యామ్నాయ వస్తువుల వినియోగంపై అవగాహన కల్పిస్తూ ప్రదర్శనను ఏర్పాటు చేసిన స్టాల్ ను ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ ప్రారంభించారు. కార్యక్రమంలో పాల్గొన్న వారు అందరూ ఫ్లెక్సీ బ్యానర్ పై సంతకాలు చేశారు. సెల్ఫీ పాయింటులో జిల్లా ఇన్చార్జి అధికారి, జిల్లా కలెక్టర్, జేసీ, ట్రైనీ కలెక్టర్ ఫోటోలు దిగారు. కార్యక్రమంలో భాగంగా శ్యామ్ ఇన్స్టిట్యూట్ విద్యార్థులచే మానవహారం ఏర్పాటు చేసి స్వచ్ఛత ప్రతిజ్ఞను చేయించారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ సిబ్బందితో నిర్వహించిన రంగోలి కార్యక్రమాన్ని జిల్లా ఇన్చార్జి అధికారి, జిల్లా కలెక్టర్ షణ్మోహన్, డీఆర్వో వెంకటరావు తదితరులు పరిశీలించారు. కార్యక్రమంలో డిఎంహెచ్ఓ డా. జె.నరసింహ నాయక్, డ్వామా పీడీ ఎ వెంకటలక్ష్మి, కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ అదనపు కమిషనర్ కేటీ.సుధాకర్ టౌన్ ప్లానింగ్ అధికారి రామకృష్ణ, ఎంహెచ్ఓ పృధ్వీ చరణ్, వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, కలెక్టరేట్ వివిధ విభాగాల అధిపతులు సిబ్బంది, తదితరులువిద్యార్థినులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛత దివస్" కార్యక్రమం చేపట్టిన జిల్లా పోలీస్ అధికారులు




బాపట్ల (నిజం చెపుతాం) జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్ ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ టి.వి.విఠలేశ్వర్ స్వయంగా "స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛత దివస్" కార్యక్రమంలో పాల్గొని జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయ పరిసరాలను శనివారం శుభ్రం చేశారు. ప్రతి నెల మూడవ శనివారం "స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛత దివస్" కార్యక్రమన్ని జిల్లా వ్యాప్తంగా పోలీస్ కార్యాలయాలు, స్టేషన్ లలో నిర్వహించాలని జిల్లా ఎస్పీ పోలీస్ అధికారులను ఆదేశించారు. అడిషనల్ ఎస్పీ ఆధ్వర్యంలో ఎఆర్ డిఎస్పీ విజయసారది, ఎస్.బి ఇన్స్పెక్టర్ నారాయణ, మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు, ఆర్.ఐ మౌలుద్దీన్, ఇతర పోలీసు అధికారులు సిబ్బంది "స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛత దివస్" కార్యక్రమంలో పాల్గొని కార్యాలయ ప్రాంగణాన్ని శుభ్రపరిచారు. అదనపు ఎస్పీ స్వయంగా చీపురు చేత పట్టి కార్యాలయ ప్రాంగణంలోని చెత్తను ఊడ్చారు. చెట్లకు పాదులు ఏర్పాటు చేసి వాటికి నీళ్ళు పోశారు. అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ ప్రతినెల మూడవ శనివారం రోజు "స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛత దివస్" కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్, కార్యాలయాలలో విధులు నిర్వహించే పోలీసు అధికారులు సిబ్బంది ఈ కార్యక్రమంలో భాగస్వాములై వారి పరిసరాలను పరిశుభ్రం చేసుకోవాలన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతని తెలిపారు. క్రమశిక్షణకు మారుపేరైన పోలీస్ శాఖలో విధులు నిర్వహించే పోలీసులు ఎంత క్రమశిక్షణతో ఉంటారో వారు విధులు నిర్వహించే పరిసరాలు కూడా అంతే పరిశుభ్రంగా ఉంచాలన్నారు. చెత్తాచెదారం, కాగితాలు ఎక్కడ పడితే అక్కడ వేయకుండా వాటికి డస్ట్ బిన్ లు ఏర్పాటు చేసుకొని వాటిలో వేయాలన్నారు. ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు. విధులు నిర్వహించే పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే ఆహ్లాద కరంగా విధులు నిర్వహించవచ్చునన్నారు.

## ఆర్టీఐ ఆక్టీవిస్ట్స్ ఫోరం డివిజన్ అధ్యక్షుడు గా జాలిగం శ్రీకాంత్



యాదగిరిగుట్ట,మార్చి15(నిజంచెపుతాంసమాచార హక్కు చట్టం ఆక్టీవిస్ట్స్ ఫోరమ్ భువనగిరి డివిజన్ అధ్యక్షుడి గా యాదగిరిగుట్ట మండలం సాదువెల్లి గ్రామానికి చెందిన జాలిగం శ్రీకాంత్ నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర అధ్యక్షులు బత్తుల గణేష్ ఆదేశానుసారం జిల్లా అధ్యక్షులు భూపతి నవీన్ కుమార్, ప్రధాన కార్యదర్శి కొండం నాగరాజు ల అధ్వర్యంలో భువనగిరి డివిజన్ అధ్యక్షుడుని నియమిస్తూ శనివారం ఉత్తర్వులు జారీ చేసి నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా డివిజన్ అధ్యక్షుడిగా నియామకమైన శ్రీకాంత్ మాట్లాడుతూ. ప్రభుత్వ అధికారులను సమన్వయం చేసుకుంటూ జిల్లాలో సమాచార హక్కు చట్టం పకడ్బందీగా అమలుకు కృషి చేస్తానని,అవగాహన కార్యక్రమాలు చేపట్టి,సంఘం బలోపేతానికి కృషి కృషి చేస్తానన్నారు. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర మరియు జిల్లా కమిటీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## నారాయణ స్కూల్ సత్తుపల్లిలో స్టూడెంట్స్ లెట్ కాన్ఫరెన్స్



సత్తుపల్లి,ఆర్ సి,మార్చి 15, నిజం చెపుతాం న్యూస్:- సత్తుపల్లి నారాయణ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో నర్సరీ, పిపి 1, పిపి 2 క్లాసులకు లెట్ కాన్ఫరెన్స్ మార్చ్ 15 ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఖమ్మం జోన్ ఏజీఎం యోగా రామ్ కి విచ్చేసి తిలకించి పిల్లల్ని కొనియాడారు. చిన్నారులు సెంట్రల్ ఆఫీస్ టిఎల్ఎమ్స్ చాలా చక్కగా తల్లిదండ్రులకు వివరించారు సంవత్సరం మొత్తం జరిగిన యాక్టివిటీస్ మరియు బోధనాంశాలు చూపరులకు చూపడం జరిగింది .ఈ కార్యక్రమంలో ఆర్ ఐ క్రాంతి, ప్రిన్సిపల్ రేఖ, రామ్మూర్తి. కోఆర్డినేటర్లు ప్రవీణ్, వినోద లక్ష్మి, నీలిమ,ఏవో జగదీష్ ,వి. పి అనూష, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




# శ్రీ బాలా త్రిపుర సుందరి సమేత శ్రీ సర్వేశ్వర స్వామి ఆలయ పునః ప్రతిష్ట కార్యక్రమంలో కొండబాబు

కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో( రామరాజు) మార్చి 15:-జగన్నాధపురం నందు కొలువుతీరుయున్న శ్రీ బాలా త్రిపుర సుందరి సమేత శ్రీ సర్వేశ్వర స్వామి ఆలయ పునః ప్రతిష్ట కార్యక్రమంలో కాకినాడ సిటీ శాసనసభ్యులు కొండబాబు పాల్గొని ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించారు. విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం అనంతరం హంపి విరుపాక్ష విద్యారణ్య మహాసంస్థానం పీఠాధిపతులు శ్రీ జగద్గురు శంకరాచార్యులు వారు శాసనసభ్యులు వనమాడి కొండబాబుకు ఆశీర్వచనం అందించారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ దశాబ్దాల చరిత్ర గల జగన్నాధపురం శ్రీ సర్వేశ్వర స్వామి ఆలయం శిధిలా వ్యవస్తకు చేరుకోవడంతో దాతలు సహకారంతో ఆలయ పునః నిర్మాణం చేపట్టడం జరిగిందని, కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఆలయ నిర్మాణానికి రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబునాయుడు గారు ఎండోమెంట్ నిధులు నుండి కోటి రూపాయల నిధులు మంజూరు చేయడం జరిగిందని, హంపి పీఠాధిపతులు శ్రీ జగద్గురు శంకరాచార్యులు మరియు తుని తపోవనం



మఠాధిపతులు శ్రీ సచ్చిదానంద సరస్వతి మహాస్వామి చేతులు మీదుగా శ్రీ సర్వేశ్వర స్వామి ఆలయ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం జరగడం చాలా సంతోషకరమని, ఆ సర్వేశ్వర స్వామి ఆశీస్సులతో కాకినాడ నగరం మరింత అభివృద్ధి చెంది, నగర ప్రజలు ఆయురారోగ్యాలతో జీవనం సాగించాలని కోరుకుంటున్నానని, ఆలయ పునః నిర్మాణానికి సహకరించిన



దాతలు ప్రతి ఒక్కరికి పేరు పేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మేడిశెట్టి బుజ్జి, గెద్దం పూర్ణ చంద్రశేఖర్, చింతా పేర్రాజు, మేడిశెట్టి చిన్ని, చొక్కా గిరి, పాలిక నాని, అంగాడి దుర్గారావు, పిర్ల రాంబాబు, బొడ్డు శివాజీ, బూడి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# త్రిభాషా విధానాన్ని వ్యతిరేకించాలి బేజాడి కుమార్

ఆలేరు మార్చి 15 (నిజం చెపుతాం) భారత దేశ స్వాతంత్ర్య కోసం 23 ఏళ్ల వయసులోనే తమ ప్రాణాలను తృణప్రాయంగా అర్పించిన వేగుచుక్కలు భగత్ సింగ్, రాజగురు,సుఖదేవుల 94వ వర్ధంతి సభలు జిల్లా వ్యాప్తంగా గ్రామ గ్రామాన వాడ వాడల జరపాలని ప్రగతి శీల యువజన సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి బేజాడి కుమార్ యువతకు పిలుపునిచ్చారు. ఆలేరులోని న్యూడెమోక్రసీ పార్టీ కార్యాలయంలో జరిగిన పి.వై. ఎల్. జిల్లా కమిటీ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న కుమార్ మాట్లాడుతూ వ్యాపారం కోసం వచ్చి ఈ దేశ ప్రజలని బానిసలుగా చేసి 200 ఏళ్ళు పాలించిన బ్రిటీష్ పాలకులకు వ్యతిరేకంగా పోరాడి,తమ అమూల్యమైన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడి వీరమరణం పొందిన భగత్ సింగ్ తన సహచరులు రాజగురు,సుఖదేవులు ఈ దేశ యువతకి ఆదర్శమని,తమ స్వార్థం మాత్రమే చూస్కొని బ్రతుకుతున్న ఈనాటి యువత దేశం కోసం దేశ ప్రజల కోసం ఎలా బతకాలో భగత్ సింగ్ ని చూసి నేర్చుకోవాలని,మతం పేరుతో యువతని పక్కదారి పట్టిచ్చి, ఈ దేశాన్ని వెనక్కి నెట్టివేస్తున్న బీజేపీ , ఆర్.ఎస్.ఎస్. నిజమైన భావజాలాన్ని యువతరం అర్థం చేసుకోవాలనీ, మన దేశంతో ఏ విధంగా పోటీ పడలేని పాకిస్తాన్ ని బూచిగా చూపించి,పాకిస్తాన్ మనల్ని ఏదో చేస్తుంది అనే అబద్ధపు ప్రచారాన్ని చేస్తూ దేశ సమస్యల నుండి ప్రజల దృష్టి మరల్చుతున్నారనీ,కాంగ్రెస్ ప్రభుత్వంలో 50 రూపాయలు ఉన్న డాలర్ విలువ నేడు 87రూపాయలకు పెరిగిందనీ,50 రూపాయలు ఉంటేనే రూపాయి ఐ.సీ.యూ.లో చేరింది అన్న నరేంద్ర మోడీ ఇప్పుడు 87 కి చేరితే,హిందూ ముస్లిం గొడవలతో ప్రభుత్వాన్ని కొనసాగిస్తున్నారని, నిరుద్యోగం,పెట్రోల్,డీజిల్ ధరల పెరుగుదల తద్వారా నిత్యావసర ధరలు పెరుగుదల,మతపరమైన హింసా లాంటి ఎన్నో సమస్యలు దేశంలో ఉంటే ఎప్పటి లాగే ఏదో ఒక కొత్త విషయాన్ని తెచ్చి పక్కదారి పట్టించే ప్రక్రియలో భాగంగా త్రిభాషా విధానాన్ని ముందుకు తెచ్చాడని, ఉత్తర భారతాన తెలుగు,తమిళ్ లాంటి భాషలు లేనప్పుడు దక్షిణాన హిందీ ఎందుకనీ, మాతృభాష రక్షణ కోసం తప్పనిసరిగా ఉద్యమించాలని, బలవంతంగా హిందీ రుద్దాలని చూస్తే తిరుగుబాటు తప్పదని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ




కార్యక్రమంలో ప్రగతిశీల యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సాదుల శ్రీకాంత్, జిల్లా సహాయ కార్యదర్శి చిరబోయిన బాలకృష్ణ, కోశాధికారి పగడాల శివ, జిల్లా నాయకులు దడిగే కృష్ణ, ఆకుల కృష్ణ,పోతగల నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే గుంతకుంట్ల జగదీశ్ రెడ్డి పై విధించిన సస్పెన్షన్ వెంటనే ఎత్తివేయాలని...

### - బీఆర్ఎస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో మార్చి 15(నిజం చెపుతాం)ఉమ్మడి నల్లగొండ జిల్లా మాజీ మంత్రి సూర్యాపేట నియోజకవర్గం ఎమ్మెల్యే గుంతకుంట్ల జగదీశ్ రెడ్డి పై విధించిన సస్పెన్షన్ ఎత్తివేయాలని నిరసిస్తూ..భువనగిరి పట్టణ కేంద్రంలో ప్రిన్స్ కార్నర్ చౌరస్తాలో శనివారం రోజు బీఆర్ఎస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో రాస్తారోకో,నిరసన ర్యాలీ మరియు బస్టాండ్ వద్ద సిఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి హాజరై ధర్నా నిరసన ర్యాలీ,దిష్టిబొమ్మ దహనం కార్యక్రమాలు పాల్గొని నిరసన వ్యక్తం చేయడం జరిగింది ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ... శాసనసభలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాల మేరకు సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి తెలంగాణ ప్రజల పక్షాన ప్రజా గొంతుకై తనదైన శైలిలో రైతుల కోసం తెలంగాణ ప్రజల పక్షాన నిలబడి గలం విప్పుతున్న సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కక్షగట్టి ఏకపక్షంగా నిర్ణయం తీసుకొని జగదీశ్ రెడ్డిని సస్పెండ్ చేయడం హేయమైన చర్య అని,స్పీకర్ పట్ల సీనియర్ శాసన సభ్యుడైన జగదీశ్ రెడ్డి అమర్యాదగా ప్రవర్తించలేదు. సస్పెన్షన్‌పై ఫ్లోర్ లీడర్ల అభిప్రాయం కానీ, బీఆర్ఎస్ పార్టీ తరపున వివరణ కానీ,సస్పెన్షన్‌కు గురైన సభ్యుడు జగదీశ్ రెడ్డిని వివరణ కానీ తీసుకోకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ఏకపక్ష నిర్ణయం తీసుకుంది. సస్పెన్షన్‌పై నిర్ణయాన్ని పునఃపరిశీలించి, ఎత్తివేయాలని బీఆర్ఎస్ పార్టీ తరపున డిమాండ్ చేయడం



జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ రైతు సమన్వయ అధ్యక్షులు కొలుపుల అమరేందర్,పాక్స్ చైర్మన్ నోముల పరమేశ్వర్ రెడ్డి,మాజీ మున్సిపల్ చైర్మన్ ఏనబోయిన ఆంజనేయులు,పట్టణ, మాజీ పాక్స్ చైర్మన్ ఎడ్ల సత్తి రెడ్డి,మాజీ జడ్పీటిసి సుబ్బురు బీరు మల్లయ్య,మాజీ ఎంపీపీ అతికం లక్ష్మీనారాయణ గౌడ్,పట్టణ అధ్యక్షులు ఏవి కిరణ్,మండల అధ్యక్షులు జనగాం పాండు,రచ్చ శ్రీనివాస్ రెడ్డి,నిల ఓం ప్రకాష్,అడ్వకేట్ సామ రాజేందర్ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ జిల్లా



నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్, చిందాం మల్లికార్జున్, ఇటబోయినా గోపాల్,తుమ్మల పాండు, సిరిపంగా సుభాష్,అందే శంకర్,బాబులు, అంజాద్,కటిక జంగయ్య,నక్కల చిరంజీవి యాదవ్,వీరేశ్ యాదవ్,సురేష్ యాదవ్,తడురి భిక్షపతి,రత్నపురం పద్మ,సింగిరెడ్డి నర్సిరెడ్డి, వెల్దుర్తి రఘునందన్,బర్రె రమేష్,ఏనబోయిన జహంగీర్,పెంట నితీష్, బురుగు లక్ష్మ రెడ్డి,సాబర్కర్ వెంకటేశ్, సిల్వర్ మధు,పల్లపాటి రవికుమార్,కుశంగల జంగయ్య,శ్రీశైలం, శగంటి నరసింహ,రహీమ్, నిలగొండ శివ, మోత్కుపల్లి అజయ్, హెరేకర్ నాగరాజు, ఇస్మాయిల్,దర్గాయి గణేష్,అమీర్, హరికిషన్,బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు కుతాడి సురేష్,వాళ్లపూ విజయ్, దండ బోయిన బాలరాజు,దోసపాటి హరీష్,ఇర్ఫాన్,మోతే మనోహర్,నాగారం నరేష్,వెంకటేష్,ఆనంద్, తదితరులు ఉన్నారు..

# ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన చెక్కు అందజేత

ఆలేరు మార్చి 15 (నిజం చెపుతాం)యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల పరిధిలోని మంతపురి గ్రామానికి చెందిన దంతూరి పరుశురాం తెలంగాణ గ్రామీణ వికాస్ బ్యాంక్,అలేర్ లో 436/- రూపాయలతో ప్రధానమంత్రి జీవన జ్యోతి బీమా యోజన ఇన్సురెన్స్ పాలసీ చేయించుకున్నారు. కాగా కొద్ది రోజుల క్రితం దంతూరి పరుశురాం మరణించడం జరిగింది. దీంతో నామిని అయినా పరశురాం భార్య శ్రీలతకు 2,00,000/- రూపాయల ప్రధానమంత్రి జీవన జ్యోతి బీమా యోజన చెక్కును అలేర్ శాఖ బ్యాంక్ మేనేజర్ సిహెచ్.రామకృష్ణ అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఆలేర్ శాఖ బ్యాంక్ మేనేజర్ బ్యాంక్ లో ఖాత ఉన్న ప్రతి ఒక్కరూ ఇన్సురెన్స్ చేసుకున్నట్లయితే ఖాతదరుడికి ఏమైనా వారి కుటుంబాలకు ఉపయోగకరంగా ఉంటుందని గ్రామ ప్రజలకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బ్యాంక్ మేనేజర్ మరియు ఐ.ఆర్.ఐ.ఎక్స్ ఛానల్ మేనేజర్ బి.శ్రీనివాస్,మంతపురి టి.జీ.బి బ్యాంక్ మిత్ర రాజేశ్వరి ఖాతాదారులు పాల్గొన్నారు.



Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: var-

# పంతంగి టోల్ ప్లాజా వద్ద 22 కిలోల గంజాయి పట్టివేత

**- 5గురు నిందితులను అదుపులోకి తీసుకున్న పోలీసులు**
**- 5 సెల్ ఫోన్లు,2కార్లు సీజ్**

చౌటుప్పల్ మార్చి 15(నిజం చెపుతాం): యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం పంతంగి టోల్ ప్లాజా వద్ద 22 కిలోల గంజాయిని అక్రమంగా రవాణా చేస్తున్న ఐదుగురు వ్యక్తులు పట్టుబడ్డారు.చౌటుప్పల్ సిఐ జి.మన్మథ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం స్థానిక చౌటుప్పల్ మరియు ఎస్ఓటి పోలీసుల ఆధ్వర్యంలో శనివారం పంతంగి టోలు ప్లాజా వద్ద వాహనాలను తనిఖీలు జరపగా ఒరిస్సా రాష్ట్రం భువనేశ్వర్ నుండి హైదరాబాద్ నగరానికి స్విఫ్ట్ కార్ నెంబర్ టిఎస్ 11 ఈడబ్ల్యూ 4138 మరియు టీఎస్11ఈవై0972 మహేంద్ర తార్ కారులో సుమారు 22 కిలోల గంజాయిని హైదరాబాద్ కు చెందిన ఐదుగురు వ్యక్తులు మహమ్మద్ ఇమ్రాన్ ఉద్దీన్(32),





అబ్దుల్ అసిఫ్(26),మోసిన్ ఖాన్(26),మహమ్మద్ అమీర్ (26),సయ్యద్ ఇస్మాయిల్ (24) అను ఐదుగురు వ్యక్తులు అక్రమంగా 22 కిలోల గంజాయిని రవాణా చేస్తూ పట్టుబడ్డారు.నిందితులను అదుపులోకి తీసుకొని రెండు కార్లు మరియు 5సెల్ ఫోన్ లను సీజ్ చేశామని సీఐ మన్మథ కుమార్ తెలిపారు.

# ఘనంగా మాన్యవర్ కాన్షిరామ్ 91వ జయంతి...



**- ధర్మ సమాజ్ పార్టీ జెండా ఆవిష్కరణ**
**- దొడ్ల నాగరాజ్, ధర్మ సమాజ్ పార్టీ మండల అధ్యక్షుడు**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మార్చి 15 (నిజం చెపుతాం)ఏదుల మండలం ము లో ధర్మసమాజ్ పార్టీ ఆధ్వర్యలో, మాన్యవర్ కాన్షీరాము 91 జయంతి, పార్టీ ఆవిర్భావ దినోత్సవాని ఘనంగా నిర్వహించడం జరిగింది..కాన్సిరాంకి పూలు సమర్పించి ధర్మసమాజ్ పార్టీ జెండాను ఆవిష్కరించడం జరిగింది ధర్మ సమాజ్ పార్టీ ఏదుల మండల అధ్యక్షుడు దొడ్ల నాగరాజు,...దొడ్ల నాగరాజు మాట్లాడుతూ 90 శాతం ఉన్న బీసీ ఎస్సీ ఎస్టీలు ఇప్పటికైనా అగ్రవర్ణం పార్టీల కుట్రలు తెలుసుకొని, బీసీ ఎస్సీ ఎస్టీల రాజ్యాన్ని ఏర్పాటు చేసుకోవాల్సిందిగా కోరుతున్నాను,..మనం ఇంకా ఎన్ని రోజులు ఓట్లు వేసుకుంటా పోయి వాళ్లను రాజులు చేద్దాం.మనం ఓట్లతో వాళ్లను గెలిపించి వాళ్ళ కాళ్ళను పట్టుకోవడం బంద్ చేద్దాం..మన ఓట్లతో మనం అసెంబ్లీకి నడుద్దాం అని చెప్పడం జరిగింది..ఈ కార్యక్రమంలో ఏదుల మండల ఉపాధ్యక్షుడు మధు మరియు బిఎస్పి ఉపాధ్యక్షులు అజయ్ మరియు గ్రామ పెద్దలు మరియు యువకులు పాల్గొన్నారు...

# వినియోగదారులు తమ హక్కుల పై అవగాహన కలిగి ఉండాలి..

**- అదనపు కలెక్టర్ రెవెన్యూ జీ. వెంకటేశ్వర్లు**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మార్చి 15 (నిజం చెపుతాం)మార్చి 15, ప్రపంచ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా శనివారం జిల్లా కలెక్టరేట్లోని పౌరసరఫరాల అధికారి కార్యాలయంలో వినియోగదారులకు హక్కులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వినియోగదారులు తమ హక్కులపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. వినియోగదారులు ఎక్కడైనా ఏవైనా వస్తువులు కొనేటప్పుడు వాటి నాణ్యత ప్రమాణాలు, ఎక్స్పైరీ డేట్ వంటివి జాగ్రత్తగా చెక్ చేసుకోవాలన్నారు. ఇటీవల కాలంలో ఆన్లైన్ వేదికగా చాలా మోసాలు జరుగుతున్నాయని, ఒకవేళ వినియోగదారులు ఏదైనా కొనుగోలు చేసి మోసపోయినట్లయితే ఆన్లైన్ ద్వారానే వినియోగదారుల ఫోరంను సంప్రదించవచ్చు అని చెప్పారు.డిజిటల్ విధానం ద్వారా వినియోగదారులు ఫిర్యాదులు చేయవచ్చని, అదేవిధంగా






వర్చువల్ హియరింగ్ ద్వారా సకాలంలో సత్వర న్యాయం పొందవచ్చు అని చెప్పారు. ఈ సేవల విషయంలో అందరూ అవగాహన కలిగి వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సివిల్ సప్లై అధికారి కాశీ విశ్వనాథ్, డీటీ లు, ఇతర అధికారులు, వినియోగదారులు, తదితరులు పాల్గొన్నారు.

# మహనీయులు కలలుగన్న రాజ్యం బిఎస్పి పార్టీతోనే సాధ్యం

**- పొన్నం బిక్షపతి గౌడ్ బహుజన్ సమాజ్ పార్టీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు**



జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) మార్చి15: భూపాలపల్లి కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ముందు , కాన్షిరామ్ 91 వ జయంతి ఘనంగా నిర్వహించారు. బీఎస్పీ పార్టీ జిల్లా అధ్యక్షులు పొన్నం భిక్షపతి గౌడ్ మాట్లాడుతూ.. భారతదేశ బహుజనుల రాజ్యాధికార కాంక్ష సాధకుడు పీడిత బలహీనవర్గాలకు భారతదేశాన్ని పాలించే శక్తులుగా బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీలకు రాజకీయ జ్ఞానాన్ని నేర్పి భారతదేశంలో అణగారిన వర్గాలకు బహుజన్ సమాజ్ పార్టీని ఏర్పాటు చేసిన మాన్యవర్ కాన్షీరామ్ 91వ జయంతిని పార్టీ ఆధ్వర్యంలో పురస్కరించుకొని మహనీయులు కలలుగన్న బహుజనుల రాజ్యాన్ని రాష్ట్రంలో తీసుకొస్తామని పార్టీ నిర్మాణాన్ని గడప గడపకు తీసుకెళ్లి బలోపేతం చేస్తామని, రాబోయే స్థానిక సంస్థ గత ఎన్నికలలో జిల్లాలోని అన్ని స్థానాలకు పోటీ చేసి బహుజనుల బలాన్ని నిరూపిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మేకల ఓంకార్, భూపాలపల్లి నియోజకవర్గ ఇన్చార్జి వేల్పుగొండ మహేందర్, భూపాలపల్లి మండల ఉపాధ్యక్షులు రేణికుంట్ల సునీల్, శాయంపేట మండల అధ్యక్షులు కోగిల సుధాకర్, బీఎస్పీ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం రాజేష్, బి రాజు తదితరులు పాల్గొన్నారు

# వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో చేర్చవద్దు..

**- గిరిజన సేవాసంఘం అధ్యక్షులు చంద్రు నాయక్**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మార్చి 15 (నిజం చెపుతాం)వాల్మీకి బోయలను ఎస్టీ జాభితాలో చేర్చవద్దని గిరిజన సేవాసంఘం అధ్యక్షులు చంద్రు నాయక్, ప్రధాన కార్యదర్శి. రాధ కృష్ణ నాయక్, ఎరుకలి సంఘం అధ్యక్షుడు పెద్ద ఎల్లయ్య, ప్రధాన కార్యదర్శి. బాల స్వామిలు డిమాండ్ చేశారు.శనివారం వనపర్తి జిల్లా కేంద్రంలోని గిరిజన సేవా సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ మహబూబ్ నగర్ పార్లమెంట్ సభ్యులు డీకే. అరుణ పార్లమెంట్ లో వాల్మీకి బోయాలను ఎస్టీ జాబితాలో చేర్చాలని మాట్లాడం ఎంత వరకు సమంజసం అని..గిరిజనుల ఓట్లతో గెలిచి.. కులాల మధ్య చిచ్చు పెట్టే విదంగా మాట్లాడటం సమంజసం కాదని విమర్శించారు.ఎస్టీలకు కొన్ని కట్టు బాట్లు ఉన్నాయని..వేశ్యం, బాస్యం, కొన్ని సంప్రదాయాలు ఉన్నందున గిరిజనులుగా గుర్తించారని గుర్తు చేశారు.మీ స్వార్థ రాజకీయాల కోసం కులాల మధ్య చిచ్చు రేపే ప్రయత్నం చేస్తున్నారని, ఇలాంటి పనులు ఎంపీ. డీకే అరుణ మాను కోవాలని హితావు పలికారు.పార్లమెంట్ సెగ్మెంట్ లో ఎక్కువ



శాతం గిరిజనులే ఉన్నారని, ఆ విషయాన్ని గుర్తు ఎరుగలని మండిపడ్డారు.ఇప్పటి కైనా డీకే. అరుణ స్వార్ధ రాజకీయాల కోసం సంప్రదాయంగా కొనసాగుతున్న కులాల మధ్య చిచ్చు పెట్టవదని..ఇలాంటివి మరొమారు పునరావృత్తం అయితే ఎస్టీ సంఘాల అద్వర్యంలో మరో ఉద్యమం చేస్తామని హెచ్చరించారు.ఈనాటి కార్యక్రమంలో ఎరుకలి సంఘం గౌరవ అధ్యక్షులు బాలస్వామి,ఎరుకల ఉద్యోగుల సంఘం జిల్లా నాయకులు వెంకటేష్, సేవా సంఘం ఉపాధ్యక్షులు. నారాయణ నాయక్, రాజాపేట పెద్ద తండా మాజి సర్పంచ్ జయరాం నాయక్, నర్సింహా నాయక్,కస్నా నాయక్,రాంబాబు నాయక్, ఎరుకలి శ్రీనివాసులు, కుర్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# యాసంగి మొక్కజొన్న పండించిన రైతుల పంటలకు మద్దతు ధర 3000 రూపాయలు ప్రకటించాలి




**- సిపిఎం పార్టీ నాయకులు జన్ను రమేష్**

నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి మార్చి 15(నిజం చెపుతాం న్యూస్ )చెన్నారావుపేట మండల కేంద్రంలో సిపిఎం పార్టీ చెన్నారావుపేట మండల నాయకులు జన్ను రమేష్ పాల్గొని మాట్లాడుతూ యాసంగి మొక్కజొన్న పంటలకి రాష్ట్ర ప్రభుత్వం మద్దతు ధర 3 వేల రూపాయలు ప్రకటించాలని ప్రభుత్వమే కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని మధ్య దళారుల చేతిలో రైతులు కనీస మద్దతు ధర లేక మోసపోతున్నారని,పెట్టిన పెట్టుబడి కూడా రాలేని పరిస్థితి ఉందని అన్నారు, పెరిగిన ఎరువుల ధరలు పెరిగిన వ్యవసాయ కూలీ రేట్లు రైతుకు ఏమి మిగిలే పరిస్థితి లేదని ఆయన అన్నారు, చిన్న, సన్న కారు రైతులు పెట్టిన పెట్టుబడులు కూడా రావడం లేదని మండిపడ్డారు తెచ్చిన పెట్టుబడులు పెరిగిపోతున్నాయి తప్ప రైతుకు మిగిలేది ఏమీ లేదని అన్నారు పెట్టుబడి ధరలు బాగా పెరిగిపోయాయని అన్నారు కనీస మద్దతు ధర రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించాలని డిమాండ్ చేశారు.

# పశువుల అక్రమ రవాణా, గంజాయి నిర్మూలన పై కఠిన చర్యలు

**- ఎస్పీ శివం ఉఫాధ్యాయ.**

ఏటూరునాగారం మార్చి15 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:గౌరవ ములుగు జిల్లా ఎస్పీ డా. శబరిష్.పి, ఐపీఎస్ ఉత్తర్వులమేరకుఏటూరునాగారం సబ్-డివిజన్ లో పశువుల అక్రమ రవాణాకు మరియు గంజాయి నిర్మూలన కి అధికారులు అహర్నిశలు కృషి చేస్తున్నారు.2024 సంవత్సరములో అక్రమంగా పశువులను తరలిస్తున్న వారిపై ఏటూరునాగారం సబ్-డివిజన్ లో 10 కేసులు నమోదు చేసి 162 పశువులను సంరక్షించి గోశాలలకు తరలించడం జరిగింది. ఇట్టి 10 కేసులలో 42 మంది నేరస్తులను అరెస్టు చేయడం జరిగింది. కాగా ఈ సంవత్సరం అనగా 2025 లో జనవరి 1 నుండి నేటి వరకు అక్రమంగా పశువులను తరలిస్తున్న వారి 10 కేసులు నమోదు చేసి అట్టి 10 కేసులలో 26 మంది నేరస్తులను అరెస్టు చేయడం జరిగింది. ఇట్టి 10 కేసులో 169 పశువులను సంరక్షించి గోశాలలకు తరలించడం జరిగింది. గంజాయి వంటి మత్తు పదార్థాలకు సంబంధించి ఏటూరునాగారం సబ్-డివిజన్ లో 2024 సంవత్సరంలో మొత్తం 10 కేసులు నమోదు చేసి 13,74,825 విలువ కలిగిన 48.05 కేజీ ల గంజాయిని స్వాదినం చేసుకోవడం జరిగింది, ఇట్టి 10 కేసులలో మొత్తం 38 మంది నేరస్తులు పాల్గొనగా 37 మంది నేరస్తులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందని తెలియజేశారు. 2025 సంవత్సరం జనవరి నుండి నేటి వరకు 01 కేసు నమోదు చేసి 63,000 విలువ కలిగిన 2.547 కేజీ ల గంజాయిని స్వాదినం చేసుకోవడం జరిగిందని, ఇట్టి 01 కేసులో మొత్తం (04) నలుగురు నేరస్తులు పాల్గొనగా వారిలో (03) ముగ్గురు నేరస్తులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందని తెలియజేశారు.గంజాయి రహిత సమాజం కోసం ఏటూరునాగారం సబ్ - డివిజన్ పోలీస్ అధికారులు అహర్నిశలు కృషి చేస్తున్నారు. హై స్కూల్ స్థాయి నుండి డిగ్రీ కాలేజీ స్థాయి వరకు మరియు ఏటూరునాగారం సబ్-డివిజన్ లో అన్ని గ్రామాల వారీగా గంజాయి నిర్మూలన కోసం "యాంటీ డ్రగ్ వారియర్స్" పేరుతో ప్రత్యక కమిటీలు ఏర్పాటు చేయడం జరిగింది, వాటిని నిరంతరం పర్యవేక్షించడం జరుగుతుంది.ఏటూరునాగారం సబ్-డివిజన్ లో ఎఎస్పీ స్థాయి నుండి ఎస్సై స్థాయి వరకు అందరూ పోలీస్ అధికారులు ప్రభుత్వ, ప్రవేటు హైస్కూల్, ఇంటర్, డిగ్రీ కాలేజీలలో ఉన్న అధ్యాపకుల సహాయంతో అక్కడికి నేరుగా వెళ్లి గంజాయి నిర్మూలన పై విద్యార్థిని, విద్యార్థులలో అనేక అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నాము. గంజాయి మరియు మాదకద్రవ్యాల నిర్మూలన పై అవగాహనా కోసము సబ్- డివిజన్ మరియు జిల్లా స్థాయిలో యువత కి వాలీబాల్ టోర్నమెంట్ కూడా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో సుమారు రెండు వేల మంది యువ క్రీడాకారులు పాల్గొన్నారు.ఏటూరునాగారం సబ్-డివిజన్ పరిధిలో గంజాయి కేసులో ఉన్నటువంటి పాత నేరస్థులపై సస్పెక్ట్ షీట్స్ ఓపెన్ చేయడం జరిగింది, నిరంతరం వారిపై నిఘా పెంచడం జరుగుతుంది.ఏటూరునాగారం సబ్-డివిజన్ లో యాంటీ నార్కోటిక్ డాగ్ స్క్వాడ్ బృందాలతో అన్ని



అనుమానిత ప్రదేశాలలో మాదకద్రవ్యాల నిర్మూలన కోసం నిత్యం తనిఖీలు చేయడం జరుగుతుంది.ఇటువంటి అనేక కార్యక్రమాలను నిర్వహించి గంజాయి నిర్మూలన కోసం ములుగు పోలీసు ఎనలేని కృషి చేస్తుంది అని తెలియజేయడం జరిగింది.ప్రజలకు హాని కలిగించే గంజాయి వంటి మాదకద్రవ్యాల రవాణా గురించి ఎవరి వద్ద అయినా ఖచ్చితమైన సమాచారం ఉంటే పోలీస్ శాఖకు వెంటనే డయాల్ 100కి గాని, టోల్ ఫ్రీ నెంబర్ 1908 కి గాని కాల్ చేసి సమాచారం తెలియజేయాలనీ ప్రజలను కోరుకుంటూ, అలాంటి నేరస్థులపై పోలీసులు తప్పకుండ కఠిన చర్యలు తీసుకుంటామని తెలియజేయడం జరుగుతుంది.ఏటూరునాగారం సబ్ - డివిజన్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణలో నిరంతరం సమర్థవంతంగా పనిచేస్తున్న పోలీస్ అధికారులను ములుగు ఎస్పీ డా.శబరీష్.పి, ఐపీఎస్ అభినందించడం జరిగింది.

# అల్లి శ్రీనివాస్ రెడ్డి సంస్మరణ సభను జయప్రదం చేయండి



**- సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సూర్ణపు సోమయ్య**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, మార్చి 15,( నిజం న్యూస్).సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కామ్రేడ్ అల్లి శ్రీనివాస్ రెడ్డి సంస్మరణ సభ ఆదివారం ఉదయం 10 గంటలకు ఆర్తి గార్డెన్స్ మహబూబాబాద్ లో నిర్వహించడం జరుగుతుందని, జయప్రదం చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సూర్ణపు సోమయ్య పిలుపునిచ్చారు, శనివారం రోజు సిపిఎం పార్టీ కార్యాలయంలో పట్టణ కార్యదర్శి బానోత్ సీతారాం నాయక్ అధ్యక్షతన పార్టీ పట్టణ కమిటీ సమావేశం జరిగింది దీనికి ముఖ్యఅతిథిగా సోమయ్య హాజరై మాట్లాడుతూ , ఈ సభకు ప్రధాన వార్తగా సిపిఎం పార్టీ కేంద్రకం సభ్యులు జి నాగయ్య , రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ వీరయ్య, సీనియర్ నాయకులు జి రాములు, రాష్ట్ర కమిటీ సభ్యులు సూడి కృష్ణారెడ్డి ,,జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ హాజరవుతున్నారని అన్నారు, అమరజీవి కామ్రేడ్ అల్లి శ్రీనివాస్ రెడ్డి ఉన్నత కుటుంబంలో పుట్టిన ఉన్నత ఆలోచనలతో సిపిఎం పార్టీ ఎర్రజెండా చేతపట్టి పేద బడుగు బలహీన వర్గాల కోసం తన వంతు కృషి చేశారు. అలాగే మానుకోట పట్టణంలో పట్టణ కార్యదర్శిగా పనిచేసి అంచలంచలుగా పార్టీలో మానుకోట టూ టౌన్ సెక్రటరీగా జిల్లా కమిటీ సభ్యుడి వరకు ఎదిగి పట్టణంలో పలుభూ పోరాటాలలో పాల్గొని పేదలకు ఇంటి స్థలాలు ఇప్పించడంలో కీలక పాత్ర పోషించారు, అలాగే ఒక క్రమశిక్షణ కలిగిన కమ్యూనిస్టు నాయకుడిగా ఆదర్శవంతంగా అందరికీ అందుబాటులో ఉన్న నాయకుడిగా ఉన్నారు. అని అన్నారు, కావున రేపు జరగబోయే సభలో పార్టీ శ్రేణులు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు, సమావేశంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సమ్మెట రాజమౌళి, రావుల రాజు, చీపిరిగా యాకన్న, హేమా నాయక్ ,నక్క సైదులు, బానోత్ వెంకన్న, ఎండి రజాక్ తదితరులు పాల్గొన్నారు.

# ఏఐకేఎంఎస్ 3వ, జాతీయ మహాసభలను జయప్రదం చేయండి



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, మార్చ్ 15,( నిజం న్యూస్). మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో సంఘం కార్యాలయంలో జిల్లా కమిటీ నాయకులు వాల్పోస్టర్ ఆవిష్కరించడం జరిగింది. సంఘం జాతీయ నాయకురాలు కామ్రేడ్ ధాన్య అధ్యక్షతన మార్చి 21 నుండి 23 వరకు మహారాష్ట్ర నాందేడ్ జిల్లా కేంద్రంలో జరిగే మహాసభలను జయప్రదం చేయాలని సంఘం జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ సనప పొమ్మన్న అన్నారు. దేశంలో బిజెపి మోడీ సర్కార్ నిరంకుశ వ్యవసాయ నల్ల చట్టాలను తీసుకొచ్చింది. ఈ నల్ల చట్టాలకు వ్యతిరేకంగా ఉద్యమిస్తున్న రైతాంగాన్ని నిర్బంధిస్తున్నది. చాలామంది రైతన్నల చావుకు కారణమైంది. ఈ నల్ల చట్టాలు రైతుల మెడపై వేలాడే కత్తి లాంటిది. రైతు పంటలకు గిట్టుబాటు ధరలు లేవు. రైతాంగానికి సబ్సిడీలు, వ్యవసాయ రంగానికి మౌలిక వసతులు, సరైన మార్కెట్ వ్యవస్థ అసలే లేదు. వ్యవసాయ నల్ల చట్టాల కుట్ర ద్వారా బహుళ జాతి కంపెనీలకు, ఆదాని, అంబానీ, వేదాంత, జిందాల్ లాంటి వాళ్లకు వ్యవసాయాన్ని కట్టబెట్టే ప్రయత్నం చేస్తున్నది. ఈ కుట్రను రైతాంగమంతా తిప్పి కొట్టాలని పొమ్మన్న పిలుపునిచ్చారు. అలాగే ప్రస్తుత ఈ వేసంగి సీజన్లో నీరు లేక పంటలు ఎండిపోతున్నవి. రైతాంగం దిక్కుతోచని స్థితిలో పంటలను పశువులతో మేపుచున్నది. ప్రాజెక్టుల నీళ్లు విడుదల చేస్తున్నామని చెప్పినా, అవి అరకొరగానే ఉన్నాయి. చాలా చోట్ల పంటలు ఎండిపోతున్నాయి. కావున తక్షణమే పంటలను కాపాడి, రైతాంగానికి సబ్సిడీలు పునరుద్ధరించి, వ్యవసాయ ఉత్పత్తులకు గిట్టుబాటు రేట్లు కల్పించి, వ్యవసాయాన్ని ఆదుకొని, రైతాంగాన్ని కాపాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు బండపల్లి వెంకటేశ్వర్లు, కే భాస్కర్ రెడ్డి, పాపారావు, మల్లయ్య, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# గార్లలో పార్లమెంట్ సభ్యులు బలరాం నాయక్ కు సన్మాన కార్యక్రమం



గార్ల మార్చి 15, నిజం న్యూస్:-గార్ల రైల్వే స్టేషన్లో సుమారు రెండు సంవత్సరాల నుండి హాల్టింగ్ ఉంటున్నమణుగూరు ఎక్స్ప్రెస్ నిలుపుదలను క్యాన్సిల్ చేసినందున, హాల్టింగ్ కొరకు కృషిచేసిన ఎంపీ బలరాం నాయక్ కు, అఖిలపక్షం ప్రయాణికుల కమిటీ తరఫున, కృతజ్ఞతలు, ఓట్ అఫ్ థాంక్స్, తెలుపుతూ, సన్మాన కార్యక్రమం, కాంగ్రెస్ నాయకులు గుగులోతు శ్రీను ఇంటి వద్దకు, శుభ కార్యక్రమం జరుగుతున్న సందర్భంగా విచ్చేసిన బలరాం నాయక్ కు, అఖిలపక్షం, ప్రయాణికుల కమిటీ మరియు సామాజిక సేవ నాయకుల ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం చేసి భవిష్యత్తులో, వెనుకబడిన గార్ల అభివృద్ధి కొరకు కృషి చేయాలని, విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కరెంటు శ్రీను, ధనియాకుల రామారావు, జితేందర్ అగర్ వాల్, కే శ్రీనివాస్, మాన్య, జంపాల వెంకన్న, మురళి, కత్తి సత్యం, పానుగంటి రాధాకృష్ణ, ఈశ్వర్ లింగం శివాజీ టైలర్ గోపి చిలకబాబు, తదితరులు పాల్గొన్నారు.

# మానుకోట పోలీస్ బాస్ గా విధులు నిర్వహిస్తున్న కేకన్ కు సంవత్సర కాలం గడిచింది...

**- సుధీర్ రామ్నాథ్ కేకన్ పేరు వినగానే మాకు తెలుసు అని అంటారు.**
**- అనతి కాలంలోనే జిల్లా ఎస్పీగా పదవి బాధ్యతలు స్వీకరించిన సుధీర్ రామ్నాథ్ కేకన్ జిల్లా ప్రజల మన్ననలను చూర గోన్నారు.**
**- ప్రజలతో మమేకమవుతూనే శాంతి భద్రతల విషయం లో కఠినంగా వ్యవహరించినకేకన్.**
**- పోలీసులకు, జర్నలిస్టులకు క్రికెట్ మ్యాచ్లు పెట్టి జిల్లా ప్రజలకు చేరువయ్యారు.**
**- జిల్లా పోలీసులకు క్రీడలు నిర్వహించి ఎప్పుడు ఉద్యోగ బాధ్యతలే కాదు, మనసు ఉల్లాసంగా ఉండాల నే మెసేజ్ ను కూడా పోలీసులకు ఇచ్చారు.**
**- హెూంగార్డ్స్, కానిస్టేబుల్స్ నుండి ఇతర పోలీస్ అధికారులకు ఏ కష్టం వచ్చినా నేనున్నానని వెన్ను తట్టిన ఎస్పి సుధీర్ రామ్నాథ్ కేకన్ .**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, మార్చ్ 15,( జిల్లా ప్రతినిధి)మహబూబాబాద్ జిల్లా పోలీస్ సూపరిండెంట్ గా సంవత్సర కాలం పూర్తి చేసి రెండవ సంవత్సరంలోకి విజయవంతంగా అడుగిడిన సుదీర్ రాంనాథ్ కేకన్. అనతి కాలంలోనే మానుకోట జిల్లా ప్రజల మన్ననలను చూరగొన్నారు. ఒకవైపు శాంతిభద్రతల విషయంలో కఠినంగా వ్యవహరిస్తూనే, మరొకవైపు జర్నలిస్టులకు పోలీసులకు క్రికెట్ మ్యాచ్లు పెట్టి ఫ్రెండ్లీ పోలీసు అంటే ఏమిటో జిల్లా ప్రజలకు చవి చూపించారు. హెూంగార్డ్స్ మొదలుకొని పోలీస్ అధికారుల వరకు ఎలాంటి కష్టం వచ్చినా నేనున్నాను అని ధైర్యం చెప్పిన ఎస్పి. జిల్లాలో ఎస్పీగా పదవి బాధ్యతలు చేపట్టిన నాటినుండి అనతి కాలంలోనే ఎస్పీ ఆఫీస్, ఇతర తన శాఖకు సంబంధించిన అన్ని వసతులను కల్పించారు. పోలీసులకు ఉద్యోగ బాధ్యతలతో తలమునకలై మానసిక పరిస్థితులలో సమతూల్యం కల్పించడానికి జిల్లా పోలీసులకు క్రీడలను నిర్వహించారు. జిల్లాలో కఠినమైన నిర్ణయాలు తీసుకుని గంజాయిని రూపు మాపిన న ఘనత ఎస్పీ కి చెందుతుంది. చూస్తుండగానే ఎస్పీగా మానుకోటలో సంవత్సరకాలం పూర్తి చేసుకున్నారు. రెండవ సంవత్సరంలో అడుగెడుతున్న ఎస్పి గా తన డిపార్ట్మెంట్కు మరెన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతూ, శాంతి భద్రతల విషయంలో కఠినంగా వ్యవహరిస్తూ జిల్లా ప్రజల మనసులలో చిరస్థాయిగా నిలిచిపోవాలని కోరుకుంటున్నాం.

# మానవత్వం పరిమళించిన మంచిమనిషికి శిరస్సు వంచి వందనం...

**- ఎవ్వరు తోడు లేని ఆ..అవ్వకు తానే..దేవుడిచ్చిన బిడ్డ లా తోడయ్యాడు.**
**- నిలువనీడలేని అవ్వకు తాను స్వయంగా ముందుండి ఇంటిని నిర్మించి ఇచ్చి గూడయ్యాడు...**
**- ఏడు సంవత్సరాలుగా ఏ..అవసరం వచ్చినా అండగా నిలిచి ఆ..అవ్వకు అవసరం..ఆకలి తెలియకుండా తానే బుక్కెడు బువ్వయ్యాడు...**
**- పండుగొస్తే తన..కుటుంబంతో సహా వచ్చి పలకరించే బందువయ్యాడు...**
**- ఆయుష్షు తీరి ఆ..అవ్వ మరణిస్తే..., హెూళీపండుగను కూడా పట్టించుకోకుండా పరుగును వెళ్ళి..**
**- అంతిమయాత్రలో పాడె మోసి..., ఆ...నలుగురు లో తాను ఒక్కడయ్యాడు...**
**- ఆ..అవ్వ నెల్లికుదురు మండలం ఆలేరు గ్రామానికి చెందిన చీకటి ఉపేంద్ర...**
**- ఆ...అనాద మహిళకు దేవుడిలా కలిసిన బిడ్డ ప్రస్తుతం మహబూబాబాద్ టౌన్ సిఐ గా ఉన్న పెండ్యాల దేవేందర్.**



మహబూబాబాద్ జిల్లా ప్రతి నిధి, మార్చు 15,( నిజం న్యూస్)సుమారు ఏడు సంవత్సరాల క్రితం ప్రస్తుతం మహబూబాబాద్ టౌన్ సిఐ గా దేవేందర్ నెల్లికుదురు ఎస్ఐ గా పనిచేసిన సమయంలో ఉపేంద్రమ్మ కన్నీటి కష్టాలు ఆయన దృష్టికి రావడంతో చలించిపోయారు. నాటి నుండి నేటిదాకా ప్రతిసందర్భంలోనూ అవ్వకు తోడుగా. నీడగా నిలిచాడు.శుక్రవారం ఉపేంద్రమ్మ అనారోగ్యంతో మరణించింది. వార్త తెలిసిన వెంటనే హెూళీ వేడుకలను అర్ధాంతరంగా వదిలేసి, పరుగు, పరుగున ఆలేరు వెళ్ళాడు. అంతిమయాత్రలో పాడెమోసి ఆ..నలుగురిలో ఒక్కడిగా మారి కన్నీటితో నివాళి అర్పించి అవ్వ కు అంతిమ వీడ్కోలు పలికారు.ఈ సంఘటన ప్రతి ఒక్కరిని కదిలించింది. మనసులను కరిగించింది. సిఐ దేవేందర్ గొప్ప మనుసుకు ప్రతి ఒక్కరూ చేతులెత్తి దండం పెట్టేలా చేసింది.

# బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తల సన్నాహక సమావేశం



ఏటూరునాగారం మార్చి15 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:అసెంబ్లీలో మాజీ మంత్రి జగదీష్ రెడ్డి సస్పెండ్ పై తీవ్రంగా ఖండించారు.హేయమైన చర్యకు నిరసన తెలిపే స్వేచ్చను కూడా కోల్పోయమన్నారు.కాంగ్రెస్ పార్టీ 420 బూటకపు హామీలతో అధికారంలోకి వచ్చి,ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను నెరవేర్చకుండా బిఆర్ఎస్ పార్టీ పై కక్ష్య సాధింపు చర్యలకు పాల్పడడంసిగ్గుచేటని,ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలను మభ్యపెడుతున్నారని విమర్శించారు.తమ ప్రభుత్వం కాకపోయినా జిల్లాకు మంత్రి పదవి రావడంతో సంతోషించామని,కానీ జిల్లాలో అక్రమ సంపాదనే ధ్యేయంగా కాంట్రాక్టు పనుల పేరుతో 33 కోట్ల అవినీతి జరిగిందని ఆరోపించారు. తూ తూ మంత్రంగా సున్నం,తలుపు పెట్టిన పనులకు కూడా భారీగా బిల్లులు చెల్లించడం దేనికి సంకేతం అని ప్రశ్నించారు. ఇంకా మాట్లాడుతూ గోదావరి కరకట్ట పనులు చేపట్టకుండా ప్రజలనుమభ్యపెడుతున్నారని, మంత్రి అయిన తర్వాత సీతక్క ములుగు జిల్లాకు ఏం చేశారో తెలపాలని డిమాండ్ చేశారు.జిల్లాలోని కమలాపురం బిల్ట్ ఫ్యాక్టరీ పునరుద్ధరణ కు కేసీఆర్ చొరవ చూపిస్తే,ప్రస్తుత ప్రభుత్వం పట్టించుకోకుండా స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు లేకుండా చేస్తోందని అన్నారు.మిర్చి రైతుకు 25 వేయిలు మద్ధతు ధర అందించాలని డిమాండ్ చేశారు.

# ముగ్గురు ఎమ్మెల్యేలు వచ్చిన అభివృద్ధి నోచుకోని కోటంచ జాతర

**- బిజెపి జిల్లా నాయకులు దొంగల రాజేందర్.**



జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) మార్చి 15: భూపాలపల్లి జిల్లాలోల కోటంచ జాతరను ఉద్దేశించి దొంగల రాజేందర్ మాట్లాడుతూ .. పదిహేను సంవత్సరములు క్రితం కోటంచ జాతర ఇరుకు రోడ్లతో ఎలా ఉందో ఇప్పుడు అలాగే ఉందని దొంగల రాజేందర్ అన్నారు. శ్రీ కోడవటంచ లక్ష్మీ నరసింహ స్వామి జాతర సందర్భంగా బిజెపి జిల్లా నాయకులు దొంగల రాజేందర్ మేకపోతుల బండితో కోటంచ లక్ష్మినరసింహ స్వామిని దర్శించుకోవడం జరిగింది. అనంతరం మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ ఏర్పడిన తర్వాత ముగ్గురు ఎమ్మెల్యేలుగా వచ్చిన అభివృద్ధి నోచుకోని కోటంచ జాతర అని అన్నారు. దేవాలయం రావటానికి కోటంచ గ్రామంలో పదిహేను సంవత్సరాల క్రితం ఇరుకు రోడ్లు ప్రమాదకరంగా ఎలా ఉన్నాయో అలాగే ఉన్నాయన్నారు. భక్తులు రాకపోకలకు అనేక ఇబ్బందులు కలుగుతున్నప్పటికీ ప్రజా ప్రతినిధులు గ్రామంలో రోడ్లు వెడల్పు కార్యక్రమాన్ని చేపట్టకపోవడం దురదృష్టకరమన్నారు. ఎదురెదురుగా వాహనాలు వస్తే వెళ్లలేని విధంగా రోడ్లు ఉన్నాయన్నారు. లక్షల మంది భక్తులు జాతరకు వస్తు కోట్లల్లో దేవాలయ ఆదాయం వస్తున్నప్పటికీ గెలిచిన ఎమ్మెల్యేలు అభివృద్ధి పరచడంలో విఫలం చెందారన్నారు. గెలుపు కోసం ఎన్నికలకు ముందు లక్ష్మీ నరసింహ స్వామి దర్శించుకొని అభివృద్ధి చేస్తామని, ఆశీర్వాదాలు తీసుకొని దేవున్ని కూడా మోసం చేస్తున్నారని, అందుకే ఒకసారి గెలిచిన ఎమ్మెల్యే మరొకసారి ఓడిపోతున్నారని అన్నారు కొడవటంచ జాతరలో పోలీస్ యంత్రాంగం ఎప్పటి లాగే ఈసారి కూడా చాలా బాగా రిస్క్ తీసుకొని పనిచేస్తుందని అన్నారు. పోలీస్ శాఖకు ప్రత్యేక ధన్యవాదాలు భారతీయ జనతా పార్టీ తరపున ప్రజల తరపున తెలియజేస్తున్నామని అన్నారు. వచ్చే జాతరవరకైనా ప్రస్తుతం ఎమ్మెల్యే అభివృద్ధి చేసి ప్రజల మన్నులు పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో దొంగల రవి, చేకూరి కుమార్, ఓరుగంటి భగవాన్, అనురాజా, అనిల్, రమేష్, దొంగల సమ్మయ్య, దొంగల సునీల్, హరీష్, వేణు, తదితరులు పాల్గొన్నారు

# కోటగుళ్ళు దేవాలయాన్ని దర్శించుకున్న భూపాలపల్లి సిఐ నరేష్ కుమార్ గౌడ్

జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) మార్చి 15: కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో శనివారం భూపాలపల్లి సిఐ దొమ్మాటి నరేష్ కుమార్ గౌడ్ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని సాదరంగా ఆహ్వానించి గణపతి, నందీశ్వరుడు, శ్రీ భవాని సహిత గణపేశ్వరునికి పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం కోటగుళ్లు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో సీఐ నరేష్ కుమార్ గౌడ్ ను ఘనంగా సన్మానించి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు.



# గుప్పుమంటున్న గుడుంబా అమ్మకాలు

### - కనుమరుగైన అధికారుల పర్యవేక్షణ.



ఏటూరునాగారం మార్చి15 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:ఏటూరునాగారం మండలంలో పలు గ్రామాల్లో ఏ గల్లీలో చూసిన,ఏ వాడలో చూసిన సాయంత్రం అయినది అంటే గుప్పుమంటున్న గుడుంబా అమ్మకాలు, వృద్ధులు,యువత వయస్సుతో సంబంధం లేకుండా నాటు సారా సేవించడంతో కల్తీ సారాయితో క్షీణిస్తున్న ఆరోగ్యం ఇంటి పెద్ద దిక్కును కోల్పోయి రోడ్డు పడిన ఎన్నో కుటుంబాలు సాయంత్రం అయినది అంటే అధికంగా నాటు సారా సేవించి రోడ్డు మీదనే నిద్రిస్తున్న గుడుంబా బాబులు. కల్తీ సారా తయారు చేస్తున్న కొంతమంది వ్యక్తులు పసర, గోవిందరావుపేట నుండి అర్ధ రాత్రి,తెల్లవారుజామున వచ్చి గ్రామాల్లో గూడంబ తెచ్చి పోస్తున్నారు, ఇదే అలుసుగా భావించిన కొందరు సులభంగా డబ్బు సంపాదించాలనే ఆశ తో కల్తీ సారాయి అమ్మి కాసులు చేసుకుంటున్నారు,ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని మహిళలు గ్రామాల్లో ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కూత వేటు దూరంలో ఉన్న మండల కేంద్రంలో సరిగా పర్యవేక్షించని ఆబ్కారీ శాఖ అధికారులు,తూ,తూ మంత్రంగా తనికీలు దొరికిన వారిని పట్టుకున్నామనడం కానీ ఒక్కరూ దాఖలు కూడా లేవు,సాయంత్రం పూట గ్రామాల్లో తనికీలు నిర్వహించి నాటు సారాయి అమ్మకాలను నివారించి,కల్తీ సారాయి ని నివారించి ,గుడుంబా అమ్ముతున్నవారి మీద కఠిన చర్యలు తీసుకోవాలని, ఇతర ప్రాంతాల నుండి గుడుంబాని సరఫరా చేస్తున్నవారిని పట్టుకొని వారి మీద కేసులు పెట్టి చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు అధికారులను కోరుతున్నారు.

# ఖనిజ రాళ్లను పట్టుకున్న గార్ల పోలీసులు




గార్ల, మార్చి 15, నిజం న్యూస్:- పెట్రోలింగ్ లో భాగంగా గార్ల మండలం, పాత పోచారం ఏరియాలో మార్చి 15, ఉదయం 6 గంటల సమయంలో సిబ్బందితో కలిసి పెట్రోలింగ్ చేయుచుండగా పాత పోచారం వద్ద కోదాడకు చెందిన దారపునేని పూర్ణచంద్రరావు, మరియు పసుపులేటి వెంకటేశ్వర్లు, తదితరుల ఆదేశాల ప్రకారంగా ఎలాంటి పత్రాలు లేకుండా భైరటీస్ ఖనిజ రాళ్లను అక్రమంగా టిప్పర్ లో రవాణా చేస్తూ ఖమ్మం తీసుకొని పోతుండగా చాకచక్యంగా గార్ల పోలీసులు పట్టుకొని టిప్పర్ తో సహా సుమారు 28 టన్నుల ఖనిజరాళ్లను సీజ్ చేసి పోలీస్ స్టేషన్ తీసుకొని వచ్చి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు గార్ల ఎస్ఐ రియాజ్ భాషా తెలిపారు.

# ఎమ్మార్పీఎస్ ఉద్యమానికి బీసీ హక్కుల సాధన సమితి సంపూర్ణ మద్దతు

హుజూర్ నగర్ మార్చి 15 నిజం చెపుతాం న్యూస్ దీక్షా శిబిరాన్ని ప్రారంభించిన ధనుంజయ నాయుడు తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ చేయాలని ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో హుజూర్నగర్ నియోజకవర్గ కేంద్రంలో జరుగుతున్న దీక్షా శిబిరాన్ని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా ఎస్సీ వర్గీకరణ జరగాలని మందకృష్ణ మాదిగ నాయకత్వంలో జరుగుతున్న అలుపెరగని పోరాటానికి బీసీ హక్కుల సాధన సమితి తన సంపూర్ణ సహకారాన్ని సంఘీభావం తెలియజేస్తుందని, మాదిగల న్యాయమైన డిమాండ్లు ప్రభుత్వం తక్షణమే ఆమోదం తెలపాలని, ప్రస్తుతం జరుగుతున్న తెలంగాణ శాసనసభ సమావేశాల్లోనే ఎస్సీ వర్గీకరణ బిల్లు మరియు బిసి ల 42% విద్య ఉద్యోగ ఉపాధి రంగాల్లో అలాగే స్థానిక సంస్థల రిజర్వేషన్లు కల్పించే బిల్లుకు ఆమోదముద్ర వేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు దశాబ్దాల తరబడి వివక్షత గురవుతున్న మాదిగలు మరియు బీసీలకు ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం న్యాయం చేయాలని, కామారెడ్డి లో ఇచ్చిన బిసి డిక్లరేషన్ లోని అన్ని హామీలను అమలు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు ఈ దీక్షా శిబిరంలో చింతిరాల నాగయ్య మాదిగ, మాజీ జెడ్పిటిసి గల్లా వెంకటేశ్వర్లు మాదిగ, ఎం జె ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు ఒగ్గు విశాఖ, మందా వెంకటేశులు మాదిగ గుండె పొంగు బాబు మాదిగ మీసాల శరత్ మాదిగ రెడపంగ వెంకటేశ్వర్లు మాదిగ మంద రవీందర్ మాదిగ పల్లె క్రాంతి మాదిగ పాల్గొన్నారు

# డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను పూర్తిచేసి నిరుపేదలకు ఇవ్వాలి

- అల్లాడి పౌల్ రాజ్ డిమాండ్.

భద్రాచలం మార్చి 15 (నిజం చెపుతాం న్యూస్)ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:ఏఎంసీ కాలనీ నందు మాల మహానాడు ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా మాల మహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లాడి.పౌల్ రాజ్ =పాల్గొనిమాట్లాడుతూ.పట్టణంలో నిర్మాణంలో ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ఇందిరమ్మ పథకం కింద పూర్తి చేసి అర్హులైన నిరుపేదలకు ఇవ్వాలని అన్నారు.ప్రజా సమస్యల మీద మాల మహానాడు ఎప్పుడు పోరాటం చేస్తుందని, ప్రతి పేద కుటుంబానికి భూమి, విద్య, ఉద్యోగం, కలిగి ఉండాలని అది రాజ్యాంగం ఇచ్చిన హక్కు అని ఆయన తెలియజేశారు. గత ప్రభుత్వంలో ఎస్సీ, ఎస్టీ ,బీసీ, మైనార్టీలకి న్యాయం జరుగుతుందని అనుకుంటే అన్యాయం జరిగిందని,

# దూపహాడ్ లో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం



పెన్ పహాడ్ మార్చి 15 :నిజం చెపుతాం న్యూస్:మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలలో మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు దొంగరి యుగేందర్ అధ్యక్షతన బి ఆర్ ఎస్ పార్టీ ర్యాలీలు నిరసన లు ధర్నాలు కార్యక్రమాలు చేపట్టింది కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలో ధూపహాడ్ గ్రామ%శీ% లో బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్తలు నాయకులు భారీ ర్యాలీ నిర్వహించి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేసినారు. సూర్యాపేట శాసనసభ్యులు జగదీష్ రెడ్డి సస్పెన్షన్ ఎత్తివేయాలని సస్పెన్షన్ ఎత్తివేయకపోతే భారీ నిరసనలు చేస్తామని తెలంగాణ వికాస్ సమితి సూర్యాపేట జిల్లా అధ్యక్షులు బిట్టు నాగేశ్వరరావు అన్నారు. మాజీ మంత్రి సూర్యాపేట నియోజకవర్గ ఎమ్మెల్యే గుంతకండ్ల జగదీష్ రెడ్డి పై కాంగ్రెస్ ప్రభుత్వం విధించిన అక్రమ సస్పెన్షన్ను ఎత్తివేయాలని కోరుతూ శనివారం ధూపహాడ్ లో బి ఆర్ఎస్ పార్టీ కార్యాలయం నుండి కార్యకర్తలు పెద్ద ఎత్తున ర్యాలీగా నిర్వహించి బస్టాండ్ చౌరస్తాలో రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా బిట్టు నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రశ్నించే గొంతును నొక్కి విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తుందన్నారు. ఈ సస్పెన్షన్ ఎత్తివేసేదాకా భారీ నిరసనలు చేస్తామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి 14 నెలలు గడుస్తున్న ఒక్క హామీ కూడా నెరవేర్చలేదని. కాంగ్రెస్ ప్రభుత్వం చేతగాని ప్రభుత్వం అని వారు అన్నారు. శాసనసభల లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు కల్యాణ లక్ష్మితో పాటు తులం బంగారం అమలు చేయలేదు, 18 ఏళ్లు నిండిన ఆడబిడ్డలకు 2500 ప్రతినెల ఎకౌంట్లో వేస్తాలేదని, రైతుకు రుణమాఫీ రాలేదని, రైతు భరోసా అమలు కావడం లేదని, ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని శాసనసభలో సూర్యాపేట శాసనసభ్యులు గుంత కండ్ల జగదీశ్ రెడ్డి నిలదీయడంతో సస్పెన్షన్ చేయడం చేతగానితనానికి నిదర్శనమని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు జడ వీరయ్య, నాయకులు ఎరుకల శేఖర్, బిట్టు రాంబాబు, దొంగ రామయ్య, మాతంగి అరవిందు, గుగ్గిళ్ళ ప్రేమ్ కుమార్, నన్నెపంగా సామెల్, కీత సత్యం, చెరుకుపల్లి శ్రీనివాస్,, కత్తి మహేష్, నిమ్మల కోటయ్య ,ఎరుకల సూరయ్య, జిల్లా శ్రీను, గ్రామ బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్తలు మహిళలు భారీగా పాల్గొన్నారు..

# కోదాడ పట్టణ నూతన సీఐ గా బాధ్యతలు చేపట్టిన %జX% శివ శంకరని కలిసి అభినందనలు తెలిపిన కోదాడ పట్టణ కాంగ్రెస్ నాయకులు



కోదాడ, మార్చి 15 (నిజం చెపుతాం)కోదాడ పట్టణం లోని స్థానిక పోలిస్టేషన్ నందు నూతన సీఐగా బాధ్యతలను చేపట్టిన %జ×% శివ శంకర్ గారిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువా, బొకే లతో సన్మానం చేసి స్వీట్స్ పంపిణి చేయటం జరిగింది.కాంగ్రెస్ పార్టీ నాయకులు గంధం. పాండు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కోదాడ బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు గాలి. శ్రీనివాస్ నాయుడు, కోదాడ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండెపంగు. రమేష్,పాస్టర్ యెషయా, పాస్టర్. సుందర్ రావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కుడుముల,లక్ష్మీనారాయణ,రాంబాబు, పాలడుగు. సంజీవ్, నిఖిల్ రోషన్, అమరబోయిన. శ్రీకాంత్, పంది. శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# మాజీమంత్రులు జగదీశ్ రెడ్డి కేటీఆర్ జైలుకుపోక తప్పదు

తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలుతుంగతుర్తి మార్చి 15 నిజం చెపుతాంబిఆర్ఎస్ పాలనలో మాజీ మంత్రులు జగదీశ్ రెడ్డి కేటీఆర్ లు అవినీతికి పాల్పడ్డారని చట్టం తన పని తాను చేసుకుపోతుందని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు.కాంగ్రెస్ పార్టీ సారథ్యంలో దేశంలోనే మొట్టమొదటిసారిగా ఏబీసీ వర్గీకరణ బిసి కులకర్ణ సర్వేని విజయవంతం చేసినందున నిర్వహించే కృతజ్ఞత సభను ఉమ్మడి జిల్లాలోని పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఎమ్మెల్య అన్నారు శుక్రవారం మండల కేంద్రంలో కృతజ్ఞత సభ స్థలాన్ని పరిశీలించి మాట్లాడారు. భారతదేశంలోనే మొట్టమొదటిసారిగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సహకారంతో ఏ బి సి వర్గీకరణ బీసీ కుల గణన విజయవంతమైందని పేర్కొన్నారు.15 నెలల కాలంలో తాను సుమారు 1400 కోట్ల నిధులతో నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులు చేసినట్లు పేర్కొన్నారు. గడిచిన తొమ్మిది సంవత్సరాల కాలంలో తెలంగాణ రాష్ట్రాన్ని అప్పులమయం చేసింది టిఆర్ఎస్ పార్టీని ఎద్దేవా చేశారు. తెలంగాణ అసెంబ్లీలో మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి దళిత స్పీకర్ పై వాక్కులు పేల్చడం దారుణమని దియ్యబట్టారు. మాజీ మంత్రులు జగదీశ్ రెడ్డి కేటీఆర్ భూభాగోతం నాకు తెలుసని చట్టం ఎవరికి చుట్టం కాదని జైలుకు పోక తప్పదని ఎద్దేవా చేశారు. నియోజకవర్గ కేంద్రంలో శనివారం సాయంత్రం జరిగే కృతజ్ఞత సభకు వేలాదిగా ప్రజల తరలిరావాలని ఆయన కోరారు. కార్యక్రమంలో రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు చెవిటి వెంకన్న యాదవ్ మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు దాయం ఝాన్సీ రెడ్డి దొంగరి గోవర్ధన్ ఎల్సోజి నరేష్ సుంకర జనార్ధన్ అభిషేక్ రెడ్డి అవిలమల్లి యాదవ్ కొండరాజు మల్లేష్ నాగరాజు అనిల్ తదితర నాయకులు పాల్గొన్నారు

# జగదీష్ రెడ్డి సస్పెన్షన్ ఎత్తివేయాలని బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో



భద్రాచలం మార్చి 15 (నిజం చెపుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:శాసనసభలో టిఆర్ఎస్ పార్టీ సూర్యాపేట శాసన సభ్యులు.జగదీష్ రెడ్డి,సస్పెన్షన్ ఎత్తివేయాలని బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన అనంతరం అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పణ.శాసనసభలో ప్రభుత్వ వైఫల్యాలను ప్రభుత్వ విధానాలను ఎండగడుతూ శాసనసభలో ప్రజా సమస్యలపైగలమేత్తుతున్న మాజీ మంత్రివర్యులు సూర్యాపేట శాసనసభ్యులు జగదీశ్ రెడ్డి, సస్పెన్షన్ నిరసిస్తూ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ సెంటర్ వద్ద నిరసన వ్యక్తం చేసి అనంతరం అంబేద్కర్ విగ్రహం కు వినతిపత్రం సమర్పించారు.అనంతరం బిఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ ఆకోజు సునీల్ కుమార్ మాట్లాడుతూ శాసనసభ స్పీకర్ మీద ఎటువంటి ఆరోపణలు జగదీశ్వర్ రెడ్డి చేయలేదని స్పీకర్ మీద గౌరవం బిఆర్ఎస్ పార్టీకి కూడా ఉందని కావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సస్పెండ్ చేపించాడని శాసనసభ విధానాలకు నిర్ణయాల కు అనుగుణంగా మాట్లాడే సీనియర్ శాసన సభ్యుడు జగదీశ్ రెడ్డి అని అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల కో కన్వీనర్ రేపాక పూర్ణచందర్రావు, మండల నాయకులు అయినాల రామకృష్ణ, కాపుల సూరిబాబు, తూతీక ప్రకాష్, అంబటికర్ర కృష్ణ, నానిపల్లి శ్రీను, బాసిపోయిన మోహన్ రావు,రావూరి రవికిరణ్, బద్ది బాబి,ఇమంది నాగేశ్వరరావు, మురాలడానియల్ ప్రదీప్, మహిళా నాయకురాలు కావూరి సీతామహాలక్ష్మి, పూజల లక్ష్మి,తెల్లం రాణి, గంపల రవి కుమారి, స్రవంతి తదితరులు ఉన్నారు.


# సఖీ జాతీయ మహిళా మండలి ఆధ్వర్యంలో ఇల్లు కాలిపోయిన కుటుంబాలకు చేయూత



– నేషనల్ ఫౌండర్ అండ్ చైర్మన్ నరాల సత్యనారాయణ

భద్రాచలం మార్చి 15 (నిజం చెపుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావుభద్రాద్రి కొత్తగూడెం జిల్లా:బట్టలు,గిన్నెలు,నిత్యవసరవస్తువులు,కూరగాయలు,బియ్యం ఇచ్చి మానవత్వాన్ని,మానవ హృదయాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన భద్రాచలం సఖీ జాతీయ మహిళా మండలి సోదరిమణులునేషనల్ జాయింట్ సెక్రటరీ కుంజా రమాదేవి, నేషనల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కొమరం సత్యవతి ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు జరిగినవిభద్రాచలం లోని దుమ్ముగూడెం మండలంలో పెద్ద నల్లబెల్లి గ్రామంలో కంగల వీరాస్వామి,వెంకన్న కుటుంబాలను అన్ని రకాలుగా ఆదుకున్న భద్రాచలం సఖి జాతీయ మహిళా మండలి సోదరీమణుల త్యాగము వెలకట్టలేనిది. తినే తిండి కట్టుకునే బట్ట ,ఉండే ఇల్లు అన్నీ కాలిపోయి దిక్కుతోచని స్థితిలో ఉన్న ఆ కుటుంబాల గూర్చి తెలుసుకున్న మన నేషనల్ జాయింట్ సెక్రటరీ కుంజా రమాదేవి వెంటనే స్పందించి నేషనల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కొమరం సత్యవతి తో ఆలోచించి మిగతా భద్రాచలం టీం ను తీసుకొని ఆ కుటుంబాలను ఆదుకున్న తీరు మానవ హృదయాలను ప్రతిబింబ చేసింది. సేవ చేయడంలో, సహాయం చేయడంలో భద్రాచలం సఖీ జాతీయ మహిళా మండలి సోదరీమణులు ముందంజలో ఉంటారని వారిని ఆదర్శంగా తీసుకోవాల్సిన అవసరం ఉన్నదని ఫౌండర్ అండ్ చైర్మన్ నరాల సత్యనారాయణ తెలియజేశారు సఖి జాతీయ మహిళా మండలి సేవా దృక్పథంతో ఏర్పడినదని, ఇప్పటికే 1370 కుటుంబాలకు సేవ చేసి ప్రపంచ చరిత్రలో ఏ ఒక్క ఆర్గనైజేషన్ చేయలేని మంచి పనులను సఖీ జాతీయ మహిళా మండలి తరపున చేస్తున్నందుకు మేము చాలా గర్వపడుతున్నామని ఫౌండర్అండ్ చైర్మన్ నరాల సత్యనారాయణ తెలియజేశారు సేవే మార్గం-సేవే లక్ష్యం-సేవే పరమావధి అనే లక్ష్యంతో సఖీజాతీయ మహిళా మండలి ముందుకు పోతున్నది.ఈ కార్యక్రమంలో సఖీ జాతీయ మహిళా మండలి నేషనల్ జాయింట్ సెక్రెటరీ కుంజరమాదేవి, నేషనల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కొమరం సత్యవతి, స్టేట్ సెక్రటరీ గుంజా సమ్మక్క, జిల్లా సహాయ కార్యదర్శి తుష్టి లక్ష్మి, నేషనల్ కమిటీ మెంబర్ భూక్య హేమలత, డివిజన్ ప్రెసిడెంట్ రాదా, జిల్లా వైస్ ప్రెసిడెంట్ పద్మ, జిల్లా ప్రధాన కార్యదర్శి కనితి విజయలక్ష్మి, జిల్లా ఉపాధ్యక్షురాలు ప్రియాంక, భద్రాచలం డివిజన్ జనరల్ సెక్రటరీ నాగమణి, స్టేట్ జాయింట్ సెక్రటరీ కోమరం నిర్మల తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణాంధ్ర ప్రభుత్వ కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక సర్పంచ్ స్థానిక ఎంపీటీసీ



భద్రాచలం మార్చి 15 (నిజం చెప్పుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి.ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛఆంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా సర్పంచ్ బుద్ధా ఆదినారాయణ గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి పాల్గొని అధికారులు మరియు స్కూల్ పిల్లలతో కలిసి మానవహారం లా ఏర్పడి స్వచ్ఛ ఆంధ్ర -స్వర్ణాంధ్ర గురించి ప్రతిజ్ఞ చేసి అనంతరం ర్యాలీగా బయలుదేరి ప్లాస్టిక్ కవర్ వాడకు-ప్రాణాలుతీయకుప్లాస్టిక్ కవర్ వద్దు కాటన్ సంచి ముద్దు,ప్లాస్టిక్.నిషేధిద్దాం-ప్రపంచాన్ని సంరక్షిద్దాం,చెత్త ఉంటే పెంట-సేస్తేపంట,రోడ్లపైచెత్తవేయకుపర్యావరణాన్ని పాడు చేయకు,వంటి నినాదాలతో పురుషోత్తపట్నంలో అవగాహన ర్యాలీ నిర్వహించి అనంతరం ప్రభుత్వ కార్యాలయాలైన గ్రామపంచాయతీ ఆఫీస్, అంగన్వాడీ పరిసర ప్రాంతాలు పురుషోత్తపట్నంలోని ఎంపీపీ స్కూల్ పరిసర ప్రాంతాలలో చెత్తను తొలగించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సర్పంచ్ బుద్ధా ఆదినారాయణ,గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి నాగేశ్వరరావు,స్కూల్ మాస్టర్ బద్ది ప్రసాద్,వెంకటరమణ,మరియు అంగన్వాడి ఆశా,వెలుగు, హెల్త్ డిపార్ట్మెంట్ల వారు మరియు స్థానిక ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# శ్రీ ముత్యాలమ్మ జాతర మహోత్సవం సందర్భంగా

### ఊ- పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారంచుట్టిన ఎమ్మెల్యే తెల్లం

భద్రాచలం మార్చి 15 (నిజం చెపుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:దుమ్ముగూడెం మండల పరిధిలోని చెరుపల్లి గ్రామంలో ది.15.03.2025 నుండి 24.03.2025 వరకు అంగరంగ వైభవోపేతంగా జరగనున్న శ్రీ ముత్యాలమ్మ జాతర మహోత్సవ ఉత్సవాలలో భాగంగా నేడు అలయకమిటీ వారు తలపెట్టిన కమాను%ళ%ఆర్చ్%రి% శంకుస్థాపన మరియుపోతురాజు విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా హాజరై పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారంచుట్టి,ప్రత్యేక పూజాకార్యక్రమాల్లో పాల్గొన్న నియోజకవర్గ శాసనసభ్యులుతెల్లం వెంకటరావు,ఈ మహోత్సవ కార్యక్రమంలో ఆలయ నిర్మాణదాతలు,ఉత్సవ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు,భక్తులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.